## మునీరాబాద్ గ్రామ ఎమ్మార్పీఎస్ నూతన కమిటి ఎన్నిక

**మేడ్చల్, జూలై 4. ప్రభాతవార్త ః** గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధి మునీరాబాద్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నట్లు ఆ సమితి మేడ్చల్ మండలం ఇంచార్జ్ పరశురామ్ మాదిగ తెలిపాడు. ఈ నూతన గ్రామ కమిటీ అధ్యక్షుడుగా బందెల మహేష్ మాదిగ, గౌరవ అధ్యక్షుడుగా యాటల కుమార్ మాదిగ, అధికార ప్రతినిధిగా రామారావు మురళి మాదిగ, ఉపాధ్యక్షులుగా నాగని నవీన్ మాదిగ, రామారావు రాజశేఖర్ మాదిగ, సంధ్యగల శేఖర్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా ముక్కర బిక్షపతి మాదిగ, సహాయ కార్యదర్శిగా రామారావు రాజశేఖర్ మాదిగ, ప్రచార కార్యదర్శులుగా నాగని రాజు మాదిగ, మల్లెల రోహిత్ మాదిగ, కూచారం రాకేష్ మాదిగ, కోశాధికారిగా మేడ అరుణ్ కుమార్ మాదిగ, సలహాదారుడుగా నాగని సురేష్ మాదిగ, కార్యవర్గ సభ్యులుగా వరిగంటి సురేష్ మాదిగ, గడ్డమీద నవీన్ మాదిగ, యాటల అశోక్ మాదిగలను ఎన్నుకున్నారు. నాయకుడు జీడిపల్లి శివకుమార్ మాదిగ, ఎమ్మెస్పి జిల్లా వైస్ ప్రెసిడెంట్ బాలనరసింహా మాదిగ, మునీరాబాద్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ నర్సింగ్ రావు మాదిగ, బిక్షపతి మాదిగ పాల్గొన్నారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల పనులు ప్రారంభించాలి
### -జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్



**వికారాబాద్‌జిల్లా ప్రతినిధి, జులై 4, ప్రభాతవార్త ః** మంజూరైనఇందిరమ్మఇండ్ల ప నుల ు ప్రారంభించా లని జిల్లాకలెక్టర్ ప్రతీక్ జైన్ లబ్ధిదారులకు సూచించారు. శుక్రవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 18వ వార్డులోగల ఇందిరమ్మ, బుడగ జంగంకాలనీలో మంజూరైన13 ఇళ్లకు సంబంధించి ప నుల ు జిల్లాఅదనపు కలెక్టర్ ఎం. సుధీర్,అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్‌చౌదరి లతో కలిసి జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందజేసిన వారి వివరాల ు మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహమ్మద్‌ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన ప్రతి ఒక్కరూ ఇండ్ల నిర్మాణాలు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పర్యటనలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కలెక్టర్‌ను అడుగగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్ల మంజూరు అవుతుందని కలెక్టర్ తెలిపారు.

## మహనీయుల జీవితాన్ని అందరికీ ఆదర్శం
### డిఆర్ఓ సంగీత



-కొణిజేల రోశయ్యకు నివాళులు అర్పిస్తున్న డిఆర్ఓ సంగీత,ఏఓ సునీల్

**రంగారెడ్డి అర్బన్, జూలై4, ప్రభాతవార్త:-** మహనీయుల జీవితాన్ని అందరూ ఆదర్శంగా తీసుకుని జీవితంలో ముందుకు వెళ్ళాలని జిల్లా రెవెన్యూ అధికారి సంగీత తెలిపారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశం మందిరంలో జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన కొణిజెటి రోశయ్య జయంతి కార్యక్రమంలో జిల్లారెవెన్యూఅధికారిసంగీతపాల్గొని కొణిజెటి రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ కొణిజేటి రోశయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక శాఖ మంత్రిగా 16 సార్లు బడ్జెట్ ప్రవేశ పెట్టారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మర్రి చెన్నారెడ్డి కోట్ల విజయభాస్కర్ రెడ్డి నేదురుమల్లి జనార్దన్ రెడ్డి వైయస్సా ర్ హయాంలో ఆర్థిక శాఖ మంత్రిగా పని చేశారని, ఆర్థికశాఖ తోపాటు రోడ్లు భవనాలు రవాణా శాఖ మంత్రిగా హౌసింగ్ శాఖ మంత్రిగా విద్యుత్ శాఖ మంత్రిగా హోమ్ మినిస్టర్ వైద్య ఆరోగ్యం, విద్యాశాఖ మంత్రిగా కూడా కొంతకాలం తన సేవలు అందించారని, వైయస్సా ర్ హఠాన్మరణం తర్వాత ముఖ్యమంత్రిగా కొంత కాలం తన సేవలు అందించారని, అనంతరంతమిళనాడుగవర్నర్‌గాపనిచేసారని తెలిపారు. మహనీయుల ఆశయాలను నేటితరం యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ అధికారి వెంకటేశ్వర రావు,కలెక్టరేట్ అడ్మినిస్ట్రేషన్ అధికారి సునీల్, కలెక్టరేట్ సిబ్బంది, పాల్గొన్నారు.

## వరకట్న వేధింపుల కేసు నిందితుడికి
### కఠిన కారాగార శిక్ష
### -వివరాలు వెల్లడించిన ఎస్పీ నారాయణరెడ్డి

**వికారాబాద్, జులై4,ప్రభాతవార్త ః** జిల్లాలో వరకట్న వేధింపులకు సంబంధించిన ఒక కీలకమైన కేసులో నిందితుడికి కఠిన శిక్షను న్యాయమూర్తి విధించినట్లు జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడి తెలిపారు. ఈ విషయమై ఎస్పీ శుక్రవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. 2018లో తాండూర్ టౌన్ పోలీస్ స్టేషన్ ఈ కేసు నమోదైందని తెలిపారు. పాత తాండూర్‌కు చెందిన ఫిర్యాదుదారురాలు చాకలి చంద్రమ్మ రెండవ కుమార్తె అ నూషకు దౌల్తాబాద్ మండలం చంద్రకళ్ గ్రామ నివాసి అయిన చాకలి అరుణ్‌తో ఏప్రిల్ 24, 2018న వివాహం జరిగింది. పెళ్లి సమయంలో, వరకట్నంగా 2.5 తులాల బంగారం రూ.81 వేలు నగదును ఇచ్చి వివాహం జరిపించారు. వివాహం జరిగిన కొద్దికాలానికే, నింధితుడు చాకలి అరుణ్ అదనపు వరకట్నం తీసుకురావాలని భార్య అ నూష ను వేధించాడు. భార్య అనూషపై అనుమానం పెంచుకుని మానసికంగా వేధించాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ వేధింపులు భరించలేక, అ నూష ఆగష్టు 3వ తేదీ 2018న ఇంట్లో ఎవరూ లేని సమయంలో దులానికి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఫిర్యాదు ఆధారంగా, అప్పటి తాండూర్ ఇన్స్పెక్టర్ కె.ప్రతాపలింగం కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహించారు. దర్యాప్తు పూర్తయిన తర్వాత, ఛార్జ్ షీట్ ను కోర్టులో సమర్పించారు. వాదోపవాదనలు విన్న జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి డాక్టర్ ఎస్.శ్రీనివాస్ రెడ్డి, నిందితుడు చాకలి అరుణ్ ను దోషిగా నిర్ధారించారు. అరుణ్‌కు 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.5 వేలు జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా 6 నెలల పాటు కఠిన కారాగార శిక్ష అ నుభవించాలని తీర్పు ఇచ్చారు. ఈ కేసు దర్యాప్తు, ప్రాసిక్యూషన్‌లో అద్భుతంగా పనిచేసినఅధికారుల నుఎస్పీ అభినంధించారు

## లారీని డీ కొట్టిన స్కూల్ బస్సు
### విద్యార్థులకు తప్పిన పెను ప్రమాదం

**మేడ్చల్, జూలై 4. ప్రభాతవార్త ః** మేడ్చల్‌లోని హైటెక్ వ్యాలీ స్కూల్ బస్సుకు పెను ప్రమాదం తప్పింది. మేడ్చల్ పట్టణంలో గల హైటెక్ వ్యాలీ స్కూల్ బస్ శుక్రవారం ఉదయం తూప్రాన్ వైపు నుండి మేడ్చల్ స్కూల్ కు విద్యార్థులను తీసుకుని వస్తుండగా మేడ్చల్ మండల పరిధి డబిల్‌పూర్ చౌరస్తా వద్ద జాతీయ రహదారిపై వెళుతున్న లారీ సడన్ బ్రేక్ వేయడంతో వెనకనే వెళుతున్న ఈ బస్సు లారీని ఢీ కొట్టింది. స్కూల్ బస్సు వెనకాల వస్తున్న రెండు కార్లు స్కూల్ బస్సు ను ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో స్కూల్ బస్సు అద్దాలు దెబ్బతినగా విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం జరుగుకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఘటన జరిగిన సమయంలో స్కూల్ బస్సులో సుమారు 30 మంది విద్యార్థులు ఉన్నట్లు సమాచారం. విషయం తెలుసుకున్న స్కూల్ యాజమాన్యం వెంటనే మరో బస్సులో విద్యార్థులను స్కూల్ కి తరలించారు.

## స్వామి వివేకానందకు, దొడ్డి కొమురయ్యకు ఘన నివాళి



**మేడ్చల్, జూలై 4. ప్రభాతవార్త:** స్వామి వివేకానంద వర్ధంతితో పాటు దొడ్డి కొమురయ్యవర్ధంతిని మేడ్చల్ మున్సిపాలిటీలో బీజేపీ మున్సిపల్ అధ్యక్షు రాలు జల్లి శైలజ వ రి నా ధ్ ఆధ్వర్యంలో శుక్రవారంనిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు పట్టణంలోనిస్వామి వివేకానంద విగ్రహానికి,దొడ్డికొముర య్య చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివా ళులు అర్పించారు, బీజేపీ మేడ్చల్ మండల అధ్యక్షుడు శ్రీశైలం యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు గౌరారం జగన్ గౌడ్, సీనియర్ నాయకుడు కిషన్ రావు, ప్రధాన కార్యదర్శులుజాకట ప్రేమ్‌దాస్, వంశీవిజయ్, మహేష్, నాయకులు బొజ్జ రాఘవ రెడ్డి, సర్వేశ్వర్ రెడ్డి, బండి విష్ణు గౌడ్, సాయికుమార్, వంశీధర్ రెడ్డి,ఈశ్వర్‌కుర్మ, గౌలికర్ మహేష్,శ్రీపాల్‌రెడ్డి,జాకటబాబురాజు, రామచంద్రాండ్డి, నరేందర్,నర్సింగ్‌రావు, రతన్ రాథోడ్, వెంకటేష్, మల్లికార్జున్ పాల్గొన్నారు.

## రైలు కింద పడి బిటెక్ విద్యార్థి ఆత్మహత్య

**ఘట్‌కేసర్, జూలై 4, ప్రభాతవార్త:** మానసికస్థితి సరిగా లేక ఓ బిటెక్ విద్యార్థి రైలు కిందపడిఆత్మహత్య చేసుకున్న సంఘటన ఘట్‌కేసర్ రైల్వేస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ మున్సిపల్ అంకుశాపూర్ సమీపంలోని రైలుపట్టాలపై ఓవ్యక్తి మృతదేహం పడి ఉందని జీఆర్పీ పోలీసులకు సమాచారం రావడంతో వారు చేరుకొని పరిశీలించారు. మృతుని వివరాలు సేకరించి పోస్టుమార్టమ్ అనంతరం శవాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు. మహబూబాబాద్ జిల్లా బెల్లంపల్లికి చెందిన చీర శ్రీనివాస్ కుమారుడు చీర సాయిప్రకాష్ (22) హైదరాబాద్ సైదాబాద్‌లోని మాతృశ్రీ ఇంజనీరింగ్ కళాశాలలో సివిల్ ఇంజనీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్నాడు. సాయిప్రకాష్ మానసిక స్థితి సరిగా లేకపోవడంతో తల్లిదండ్రులు ఆసుపత్రిలో చికిత్స చేయించారు. గత రెండు నెలల నుంచి తిరిగి మనోవేధనతో అతడు బాధపడుతున్నాడు. ఇటీవలే ఆరోగ్యం కుదట పడటంతో కళాశాలకు వెళ్లాడు.మానసిక స్థితి బాగా లేక మనస్థాపంతో బుధవారం సాయంత్రం ఘట్‌కేసర్‌అంకుశాపూర్ సమీపంలోని రైలుపట్టాలపై పడుకోగా చార్మినార్ ఎక్స్‌ప్రెస్ డీకొట్టి అక్కడికక్కడే మృతిచెందాడు. ఈమేరకు కేసు నమోదు చేసుకోని దరా య్యప్తు జరుపుతున్నామని జీఆర్పీ పోలీసులు తెలిపారు.

# టీచర్స్‌కాలనీపై అలుముకున్న నిర్లక్ష్యపు నీడలు

- కాలనీ నోచుకోని అండర్‌డ్రైనేజీ
- నివాసాల మధ్యనే మురుగు కుంటలు
- పందులు, ఈగలు, దోమలతో సావాసం
- కాలనీఅంతటా తుమ్మచెట్లు, విషపురుగుల సంచారం

-అధికారులు పట్టించుకోవాలని కాలనీవాసుల వేడుకోలు



టీచర్స్‌కాలనీలో నేలపైనే పారుతున్న మురుగు ప్రవాహం

**ఆమనగల్లు,జూలై4, ప్రభాతవార్త:** ఆమనగల్లు మున్సిపాలిటీ 7వవార్డులోని టీచర్స్ కాలనీపై నిర్లక్ష్యపు నీడలు అలుముకున్నాయి. దశాబ్దాల క్రితం ఏర్పడిన కాలనీ నేటికి ఏమాత్రం అభివృద్ధికి నోచుకోలేకపోయింది. ప్రస్తుతం కాలనీలో అనేక సమస్యలు ప్రజలకు, అధికారులకు సవాలుగా మారిపోయాయి. దినదినాభివృద్ధి సాధిస్తున్న కాలనీ పాలకులు, అధికారుల ఉదాసీన వైఖరితో అభివృద్ధికి ఆమడదూరంలో మిగిలిపోయింది. హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారి సమీపంలో ఉన్న కాలనీ పట్టించుపులేని ధోరణితో సమస్యలు రోజురోజుకు మరింత జఠిలంగా మారిపోతున్నాయి. అండర్‌డ్రైనేజీ కొరత, నేలపై పారుతున్న మురుగు ప్రవాహం, సిసిరోడ్లు లేక పోవడంతో గుబురుగా పెరిగిన తుమ్మచెట్లు, అంతర్గత రోడ్ల ఆక్రమణలు నివాసస్థులను తీవ్రంగా వేధిస్తున్నాయి. ముఖ్యంగా కాలనీలో డ్రైనేజి సమస్య తీవ్రంగా వేధిస్తుంది. అండర్‌డ్రైనేజి వ్యవస్థ లేకపోవడంతో పలు నివాసాల నుండి వస్తున్న మురుగు నేలపైనే ప్రవహిస్తుంది. కాలనీలో ఎక్కడ కూడా అండర్‌డ్రైనేజి సిస్టం లేకపోవడమే అందుకు కారణమని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నేలపై పారుతున్న మురుగు ప్రవాహంతో దుర్వాసన, దోమలు, ఈగల బెడద ఎదురవుతుందంటున్నారు. అలాగే పందులు గుంపులు గుంపులుగా సంచిరిస్తుండడంతో ప్రాణాంతక రోగాల ముప్పు పొంచిఉంటుందని, ముఖ్యంగా కాలనీ చిన్నారుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో ఇళ్ళ నిర్మాణాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ఏడాది కాలంగా కాలనీలో నివాసాల సంఖ్య కూడా పెరిగిపోయాయి. ఈ నేపథ్యంలో మురుగు సమస్య రోజురోజుకు మరింత జఠిలమవుతుంది. అండర్‌డ్రైనేజి వ్యవస్థను ఏర్పాటు చేయాలనే డిమాండ్ రోజురోజుకు పెరిగిపోతుంది. కాగా పలుమార్లు మున్సిపాలిటి దృష్టికి తీసుకుపోయిన స్పందన రాలేదని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం కాలనీలో అంతర్గత రోడ్లు కూడా అభివృద్ధి చెందలేదు. కాలనీలో ఎక్కడ చూసిన ఒక్క సీసి రోడ్డు కనిపించడంలేదు. కాలనీలో తుమ్మచెట్లు విపరీతంగా గుబురుగా పెరిగిపోయాయి. దీంతో విషసర్పాల సంచారం కూడా కాలనీవాసులకు భయందోళనలు రేకెత్తిస్తున్నట్లు వారు వాపోతున్నారు. అంతర్గత రోడ్ల ఆక్రమణలు తొలగించాలనే డిమాండ్ వినిపిస్తుంది. జాతీయ రహదారి నుండి కాలనీ లోపలికి వెళ్ళే రోడ్డుపై టింబర్ దుకాణానికి చెందిన కలప వేయడంతో దారి మూసుకుపోయిందని కాలనీకి చెందిన పలువురులు ఆరోపించారు. అధికారులు తక్షణమే స్పందించి టీచర్స్ కాలనీ ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపాలని మున్సిపాలిటి అధికారులను కాలనీవాసులు వేడుకుంటున్నారు.



ఆమనగల్లు పట్టణంలోని 7వవార్డు టీచర్స్ కాలనీ

## ఘనంగా రోశయ్య జయంతి కార్యక్రమాలు



షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జులై4 :** ఈ సమాజానికి ఆర్థిక క్రమశిక్షణ నేర్పింది ఆర్యవైశ్యులని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మలిపెద్ది శ్రీనివాస్ గుప్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినఉమ్మడిరాష్ట్రమాజీముఖ్యమంత్రి కె.రోశయ్య జయంతి కార్యక్రమానికి ఎమ్మెల్యేశంకర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, పట్టణ పార్టీ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య తదితరులతో కలిసి మాజీ ముఖ్యమంత్రి రోశయ్య విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో క్రమశిక్షణ గల సంస్థగా ఆర్యవైశ్య సంస్థకు పేరుందని అభినందించారు. ముఖ్యమంత్రిగా రోశయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆర్యవైశ్యులకు కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా తోడ్పాటును అందిస్తుందని అన్నారు. రోశయ్య బడ్జెట్ ప్రవేశపెడితే కొంత కూడా వ్యతిరేఖత వచ్చేది కాదని, తెలంగాణ వచ్చాక కొందరు బడ్జెట్ ప్రవేశపెట్టిన తీరు అసెంబ్లీలో వారి ఆర్థికక్రమశిక్షణలేకపోవడంలాంటిసంఘటనలు చూశామని విమర్శించారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మలిపెద్ది శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో నాగిళ్ల గోపాల్ గుప్త తదితరులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను సన్మానించారు.రోశయ్యజయంతిని ప్రభుత్వం అధికారికంగా చేపడుతున్న సందర్భంగా ఆర్యవైశ్య సంఘం సభ్యులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ సునీత, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, పట్టణ పార్టీ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, మాజీ జడ్పీటీసీవెంకట్‌రాంరెడ్డి,యాదయ్య యాదవ్, చెంది తిరుపతిరెడ్డి, అగ్గనూరు బస్వం, ఇబ్రహీం,హర్ష గౌడ్, కొమ్ము కృష్ణ, దంగు నివాస్ యాదవ్, మురళీ మోహన్ (అప్పి), అందె మోహన్, జాంగారి రవి, మాధవులు యాదవ్,డాకం మనీష్, అర్జున్ లక్ష్మణ్, చంద్రశేఖరప్ప, ఎంసీ డైరెక్టర్లు కరుణాకర్, మంచిర్యాల అశోక్, రిటైర్డ్ తహసీల్దార్ సరాపు జగదీశ్వర్,గ్రంథాలయసంస్థ మాజీ అధ్యక్షుడు ఆగీరు రవికుమార్ గుప్త, నాయకులు నాగిళ్ల గోపాల్ గుప్త, బెజుగం రమేష్, జర్నలిస్టులు బాలరాజేష్, సరాపు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో అక్రమ నిర్మాణం...



చర్యలకు సిద్ధమవుతున్న అధికారులు

**మేడ్చల్, జూలై 4. ప్రభాతవార్త ః** మేడ్చల్ పెద్ద చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణంపై ఇరిగేషన్ అండ్ క్యాడ్ డిపార్ట్‌మెంట్ సీరియస్‌గా ఉంది. దీనిపై ప్రజల నుండి అందిన ఫిర్యాదుల నేపథ్యంలో,అక్రమనిర్మాణాన్నినిలిపివేయాలని,ఆక్రమణలను తొలగించాలని మేడ్చల్ మున్సిపాలిటీ కమిషనర్‌ను ఇరిగేషన్ శాఖ కోరింది.

**ప్రజావాణి ఫిర్యాదుతో వెలుగులోకి.**

మేడ్చల్ పట్టణానికి చెందిన ఆంజనేయులు గతఏప్రిల్ 26న ప్రజావాణిలో చేసిన ఫిర్యాదుతో మేడ్చల్ పట్టణ పరిధి సర్వే నంబర్ 1133లోని మేడ్చల్ పెద్ద చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఒక నిర్మాణం జరుగుతున్నట్లు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.నిఖిత దృష్టికి వెళ్లింది. ఈ విషయంపై స్పందించిన నిఖిత, ఇరిగేషన్ మేడ్చల్ సబ్ డివిజన్ ద్వారా మేడ్చల్ మున్సిపాలిటీ కమిషనర్‌కు (ఎల్ఆర్ నెంబర్. ఏఈఈ/ ఐఎస్‌డి3/ ఎండిసిఎల్/2025=26/306, మే 30న) లేఖ రాశారు. ఈ లేఖను శుక్రవారంఆంజనేయులు మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ చంద్రప్రకాష్‌రెడ్డికి అందించారు.

**నీటిపారుదల నిబంధనల ఉల్లంఘన..**

లేఖలో పేర్కొన్న వివరాల ప్రకారం, నీటి పారుదల చట్టం 1357ఎఫ్, జీ.ఓ.ఎమ్.ఎస్. నెంబర్ 168 ప్రకారం, నీటి వనరుల ఎఫ్‌టీఎల్/బఫర్ జోన్‌లలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టడానికి అనుమతి లేదని లేఖలో స్పష్టం చేశారు. ఈ నిబంధనలను ఉల్లంఘిస్తూ సర్వే నంబర్ 1133లో నిర్మాణం జరుగుతోందని తెలియజేశారు.

**మున్సిపాలిటీకి కీలక సూచనలు...**

మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ ఒకవేళ ఆ భూమికి అనుమతి ఇచ్చి ఉంటే వెంటనే రద్దు చేయాలని అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నిఖిత అభ్యర్థించారు. అలాగే ఎఫ్‌టీఎల్/బఫర్ జోన్‌లో ఉన్న ఆక్రమణలను వెంటనే తొలగించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించాలని కోరారు.

## కాంగ్రెస్ సభకు తరలిన నాయకులు, కార్యకర్తలు



**ఘట్‌కేసర్, జూలై 4, ప్రభాతవార్త:** హైదరాబాద్ ఎల్‌బి స్టేడియమ్‌లో శుక్రవారం జరిగిన కాంగ్రెస్ పార్టీ జైభీమ్ జైబాపు జైసంవిధాన్ కార్యక్రమానికి ఘట్‌కేసర్ నుంచి ఆపార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు.దాదాపు 15వేల మందితో ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జునఖర్గే నిర్వహించిన సభకు మేడ్చల్ ఇంచార్జ్ తోటకూర వజ్రేశ్‌యాదవ్‌సారథ్యంలో మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్,మున్సిపల్‌మాజీచైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యాయాదవ్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్‌ల ఆధ్వర్యంలో పార్టీ క్రియాశీలక నాయకులు, వార్డు అధ్యక్షులు, అనుబంధ కమిటీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలినారు. మున్సిపల్ పరిధిలోని గ్రామాలు, కాలనీల నుంచి నాయకులు శివారెడ్డిగూడ శ్రీదండ్లగడ్డ ప్రసన్న వీరాంజనేయ -మల్లిఖార్జునస్వామి దేవాలయం వద్దకు చేరుకొని నినాదాలు చేస్తూ ఐదు బస్సుల్లో ఎల్‌బి స్టేడియంకు బయలుదేరారు. ఎదులాబాద్, అవుషాపూర్, అంకుశాపూర్, ఘణాపూర్, మర్రిపల్లిగూడ, మాదారం, కొండాపూర్, ఎన్ఎఫ్‌సీనగర్‌ల నుంచి ఆర్టీసీ బస్సుల్లో నాయకులు, కార్యకర్తలు ఖర్గే సభకు వెళ్లారు. ఈకార్యక్రమంలో ఆర్‌బిఎస్ మాజీ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, మాజీ సర్పంచులు అబ్బసాని యాదగిరియాదవ్, మున్సిపల్ ప్రధానకార్యదర్శి బర్ల రాధాకృష్ణ, కీసరగుట్ట డైరెక్టర్ సామల అమరేందర్, మాజీ ఎంపిటిసి కందుల కుమార్, డిసిసి కార్యదర్శి ఉల్లి అంజనేయులు, మాజీ ఉపసర్పంచ్ వేముల సత్తయ్యగౌడ్, సొసైటీ డైరక్టర్ కొమిరెడ్డి ఉదయ్‌కుమార్‌రెడ్డి, మాజీ డైరక్టర్ జవాజి సత్తయ్య, మాజీ వార్డుసభ్యులు బొక్క ప్రభాకర్‌రెడ్డి, బర్ల దేవేందర్, కంచర్ల వెంకట్‌రెడ్డి, మెట్టు రమేశ్, మామిండ్ల చిత్తారియాదవ్, కొరుబోతు నాగరాజు, గడిల సంజీవరెడ్డి, నానవత్ సురేశ్‌నాయక్, విబి.వెంకట్‌నారాయణ, గుర్జకుంట నర్సింహ్మ, ఏర్పుల వెంకటేశ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, మైనారిటీసెల్ అధ్యక్షులు ఎం.ఏ.ఫారూఖ్, ఎస్‌సీ సెల్ అధ్యక్షులు మొత్కుపల్లి శ్రీనివాస్, నాయకులు కవాడి మాధవరెడ్డి, సాయిచరణ్‌రెడ్డి, బింగి రాజేందర్, సిరాజుద్దీన్, అబ్దుల్‌ఖయ్యూమ్, రఫియుద్దీన్, ఓంప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

### ఆలయ అభివృద్ధిలో
## ఇళ్లు కోల్పోతున్న వారికి ఇళ్ల స్థలాల కేటాయింపుకు చర్యలు
### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**కొడంగల్ రూరల్, జూలై 4 (ప్రభాతవార్త)ః** కొడంగల్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధిలో ఇళ్లు కోల్పోతున్న వారికి ఇళ్ల స్థలాల కేటాయింపుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను సూచించారు. శుక్రవారం స్థానిక శ్రీ వేంకటేశ్వర ఆలయ అభివృద్ధిలో ఇళ్లు కోల్పోతున్న వారికి ఇళ్ల స్థలాల కోసం జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్డు లెవల్‌కు భూమిని చదును చేసి సౌకర్యవంతమైన రోడ్డును ఏర్పాటు చేయాలని సూచించారు. కలెక్టర్ వెంబడి సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, ట్రైనీ కలెక్టర్ హర్ష చౌదరి, కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, తహసీల్దార్ విజయ్‌కుమార్ ఉన్నారు.

## ఫ్లెక్సీని తొలగించారని అంబేద్కర్ విగ్రహం ధ్వంసం
### -నిందితుల అరెస్టు



**పరిగి జులై4ప్రభాతవార్త :** వికారాబాద్‌జిల్లా పరిగి నియోజకవర్గం, కుల్కచర్లమండలం,పుట్టపహాడ్‌గ్రామంలోజూన్21వతేదీన అర్ధరాత్రి అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసంచేసిన దుండగులను గుర్తించి, అరెస్టుచేశామని పరిగి డిఎస్పిశ్రీనివాస్ పత్రికా సమావేశంలో తెలిపారు.. డీఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం, మే నెలలో పుట్టపాడు గ్రామానికి చెందిన హరివర్ధన్ ప్రమాదంలో మరణించగా,అతనికి శ్రద్ధాంజలి కోసం వారి కుటుంబ సభ్యులు అంబేద్కర్‌విగ్రహము దగ్గర ఫ్లెక్సీని ఏర్పాటు చేశారని, చాలా రోజులవడంతో అదేగ్రామానికి చెందినఒక వ్యక్తి ఫ్లెక్సీని తీసి, పక్కన మడత చేసిపెట్టాడు.. తమ్ముడి బ్యానర్ తొలగించినందుకు కోపం పెంచుకున్న హరివర్ధన్ అన్న అయిన సంగ్రనోని బ్రహ్మం అనే వ్యక్తి, తన స్నేహితులైన బంటు మహేష్,, కమ్మరి సూర్య ప్రకాశ్, సంద్రాసు రమేష్ లతో కలిసి 21.06.2025 నాడు అర్ధరాత్రిసమయంలోఎవరూలేనిసమయం చూసుకుని, అంబేద్కర్ విగ్రహాన్ని బ్రహ్మం అనేవ్యక్తిరాయితో పగలకొట్టగా, మిగతాముగ్గురు ఎవరైనా వస్తే చెప్పడానికి సహాయంచేశారని,అందరూ కలిసి ఈ నేరానికి పాల్పడ్డారని డిఎస్పి శ్రీనివాస్‌తెలిపారు. అసాంఘికచర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని,విగ్రహాలున్నజంక్షన్లవద్దసీసీకెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.. నిందితులపై పలుసెక్షన్ల కింద కేసు నమోదు చేశామని తెలిపారు. పత్రికా సమావేశంలో సిఐ శ్రీనివాస్‌రెడ్డి,కుల్కచర్ల ఎస్ఐ రమేష్ కుమార్ పాల్గొన్నారు.

## శాంతి భద్రతల కోసం పోలీసుల ముమ్మర తనిఖీలు

**కొత్తూరు, ప్రభాతవార్త, జులై4 :** మున్సిపాలిటీ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ, అక్రమ కార్యకలాపాల నిరోధమ లక్ష్యంగా కొత్తూరు పోలీసు శాఖ ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలో డీఎస్పీ రాజేశ్వర్, శంషాబాద్ ఏసీపీ శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో 150 మంది పోలీసు సిబ్బందితో కార్డర్ సెర్చ్ ఆపరేషన్‌ను చేపట్టారు. కొత్తూరు టౌన్‌తో పాటు పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలు ముమ్మరంగా తనిఖీలు నిర్వహించాయి. ఈ సందర్భంగా సీఐ నర్సింగ్ రావు మాట్లాడుతూ ప్రజల రక్షణా మా ప్రథమ కర్తవ్యమని, అక్రమ దందాలు, నకిలీ కాగితాలు, ఎలాంటి అనుమానాస్పద కదలికలు కనిపించినా పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్డన్ సెర్చ్ నిఘా వ్యవస్థలో భాగమని, భవిష్యత్తులో మరిన్ని కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ తనిఖీల్లో అనుమానాస్పద నివాసాలు, వాడబడుతున్న ఖాళీ స్థలాలు, అద్దె ఇళ్లలో నివాసముంటున్న వ్యక్తుల వివరాలు, గుర్తింపు పత్రాలు తదితరాలను పోలీసులు పరిశీలించారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తే వెంటనేపోలీసులకుసమాచారం అందించాలని సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో భాగంగా సరైన పత్రాలు లేని పలు వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. పోలీసులు ఆకస్మికంగా ఈ తనిఖీలు నిర్వహించడం వల్ల స్థానిక ప్రజల్లో భద్రతలపై విశ్వాసం పెరిగిందని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## షాదిముబారక్,కల్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ



**అత్తాపూర్ జూలై 4, ప్రభాతవార్త :**
పేదింటి ఆడబిడ్డలకు షాదిముబారక్,కల్యాణ లక్ష్మీ చెక్కులు ఎంతో ఉపయోగపడుతున్నాయని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు.శుక్రవారం రాజేంద్రనగర్ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాములు ఆధ్వర్యంలో లబ్దిదారులకు షాదిముబారక్,కల్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తహసీల్దార్ స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు 501 చెక్కులను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు వినియోగించుకొని ఆర్థికంగా లబ్దిపొందాలన్నారు. పేదింటి యువతుల వివాహానికి కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ పథకాలు ఎంతో లబ్దిచేకూరుస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పార్టీ నాయకులు లబ్దిదారులు,సిబ్బంది ఉన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ధనుంజయ్,ఇంద్రపాల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

### డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

రాజేంద్రనగర్ డివిజన్ హైదర్‌గూడ మాపుల్ టౌన్ కాలనీలో రూ.19 లక్షల అంచనా వ్యయంతో నిర్మించానున్న డ్రైనేజీ పనులకు కార్పొరేటర్ అర్చన జయప్రకాష్,డివిజన్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ దయనంద్,అధికారులు,పాల్గొన్నారు.

## వ్యవసాయ విశ్వవిద్యాలయంలో డిప్లొమా కోర్సుల ప్రవేశానికి కౌన్సిలింగ్

**అత్తాపూర్ జూలై 4, ప్రభాతవార్త :**
ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చరల్ యూనివర్సిటీ డిప్లొమా కోర్సులలో ప్రవేశానికై కౌన్సిలింగ్ జూలై 8 వ తేది నుండి 11 వ తేది వరకు యూనివర్సిటీ ఆడిటోరియంలో నిర్వహిస్తున్నట్లు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా.జి.ఇ.సి.హెచ్ .విద్యాసాగర్ ఓ ప్రకటనలో తెలిపారు.ఈ డిప్లొమా కోర్సుల ప్రవేశానికై పాలిసెట్ ర్యాంకు తప్పనిసరి,కౌన్సిలింగ్‌కు హాజరయ్యే ర్యాంకుల వివరాలు ఆయా తేదిలు,వివరాలు మొదలగునవి విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌పై చూడగలరని తెలిపారు.ఈ కౌన్సిలింగ్‌కు హాజరయ్యే అభ్యర్థులు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో పాటు నిర్ణిత ఫీజును కూడా తీసుకు రావాలని రిజిస్ట్రార్ తెలిపారు.సీట్ల కేటాయింపు పాలిసెట్ ర్యాంక్‌ల ఆధారంగా జరుగుతుందని తెలిపారు.రిజర్వేషన్‌ల నిబంధనలకు లోబడి కౌన్సిలింగ్ ప్రక్రియ కొనసాగుతుందని ఆయన తెలియజేశారు.కౌన్సిలింగ్‌కు సంబంధించిన ఇతర వివరాలకు యూనివర్సిటీ వెబ్‌సైట్‌ను సందర్శించగలరని తెలిపారు.

## చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి



**అత్తాపూర్ జూలై 4, ప్రభాతవార్త :**
రాజేంద్రనగర్ సర్కిల్, శేర్లింగంపల్లి ప్రాజెక్ట్ మైలార్‌దేవ్‌పల్లి సెక్టార్‌లోని పద్మశాలిపురం అంగన్‌వాడీ సెంటర్1లో శుక్రవారం బరువు తక్కువగా ఉన్న చిన్నారుల కోసం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్ కూడికల రాజేశ్వరీ చిన్నారులకు బాలామృతం, గుడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె చిన్నారుల బరువు, పొడవు కొలతలు తీసుకున్నారు. చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన ఆవశ్యకతను ఆమె వివరించారు. ఈ సందర్భంగా టీచర్ రాజేశ్వరీ మాట్లాడుతూ... “బరువు తక్కువగా ఉన్న పిల్లల ఆరోగ్యం మెరుగుపడేందుకు పోషకాహారం అందించటం అనేది ప్రధాన లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్పర్ మంగ దేవి, అక్షిత, స్వాతి, శ్రీ దుర్గవల్లి తదితరులు పాల్గొన్నారు.

### వెటర్నరీ యూనివర్సిటీలో ఉచితంగా రాబీస్ వ్యాక్సినేషన్

**అత్తాపూర్ జూలై 4, ప్రభాతవార్త :**
ప్రపంచ జూనోసిస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనె 7వ తేదీన వెటర్నరీ క్లినికల్ కాంప్లెక్స్, వెటర్నరీ సైన్స్ కాలేజ్, రాజేంద్రనగర్, పి.వి.నర్సింహారావు తెలంగాణ వెటర్నరీ విశ్వవిద్యాలయం, బుద్వేల్ క్యాంపస్‌లో ఘనంగా నిర్వహించబడుతుందని ప్రొఫెసర్ డాక్టర్ రామచంద్ర రెడ్డి తెలిపారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ... ప్రజల పెంపుడు జంతువులైన కుక్కలు మరియు పిల్లులకు ఉచితంగా రాబీస్ వ్యాక్సినేషన్ అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఇ ఉచిత రాబీస్ టీకా కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తద్వారా రాబిస్ సోకిన కుక్క కాటు వల్ల సక్రమించే రాబిస్ వ్యాధిని నివారించవచ్చని తెలిపారు.ప్రజలందరు తమ పెంపుడు జంతువులను తీసుకుని రావడం ద్వారా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ డాక్టర్ రామన్ ముఖ్య అతిథిగా జూనోసిస్ డే ప్రముక్యతను ప్రసంగించనున్నారని తెలిపారు.

### ఎంపీ రఘునందన్‌ను పరామర్శించిన ఈటల రాజేందర్



**కెపిహెచ్బి కాలనీ, జూలై 4, ప్రభాతవార్త**
ఇటీవల సికింద్రాబాద్ యశోదా ఆసుపత్రిలో కుడి కాలికి శస్త్రచికిత్స చేయించుకునీ డిశ్చార్జ్ అయి విశ్రాంతి తీసుకుంటున్న మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావుని శుక్రవారం మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావుతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య, క్షేమ సమాచారం గురించి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## వంగవీటి రంగా చేసిన సేవలు చిరస్మరణీయం

**కెపిహెచ్బి కాలనీ, జూలై 4, ప్రభాతవార్త**
పేద ప్రజల కోసం మాజీ శాసనసభ్యులు స్వర్గీయ వంగవీటి రంగా చేసిన సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయాలను కొనసాగించాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. మోహనరంగా 78వ జయంతిని పురస్కరించుకుని కేపీహెచ్బీ కాలనీ బస్టాండ్‌లో ఉన్న రంగా విగ్రహం వద్ద జయంతి వేడుకలను ఆయన అభిమానులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బండి రమేష్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై రంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## భారతదేశ యుకె స్వేచ్ఛావాణిజ్య ఒప్పందం ప్రభావంపై చర్చ

**నాంపల్లి, జూలై 4 ప్రభాతవార్త :** భారతదేశంలోని పురాతన, ప్రముఖ జాతీయ వాణిజ్య సంఘం పిహెచ్‌డి చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (పిహెచ్‌డిసిసిఐ) ప్రముఖ పారిశ్రామికవేత్త, పోకర్ణగ్రూప్ చైర్మన్-ఎండి గౌతమ్‌చంద్ జైన్ తొలి అధ్యక్షుడుగా తన తెలంగాణ శాఖను ప్రారంభించి భారతదేశ యుకే స్వేచ్ఛావాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టిఏ) భారత పరిశ్రమలపై ప్రభావం అనే అంశం మీద ఇంటరాక్టివ్ సెషన్ నిర్వహించింది. ఈ సమావేశంలో ముఖ్యంగా ఏపి అండ్ తెలంగాణ డిప్యూటీ హైకమిషనర్ గారెత్ విన్ ఓవెన్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఎఫ్‌టిఏ ద్వైపాక్షిక వాణిజ్యాన్ని గణనీయంగా పెంచుతుందన్నారు. గత ఏడాది 43బిలియన్ల డాలర్ల వాణిజ్యం జరిగిందని రానున్న 10 సంవత్సరాల్లో 50శాతం పెరుగుతుందని అంచనా వేస్తున్నట్లు పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని తమ కార్యాలయం ద్వారా భారత ఎగుమతి దిగుమతులకు పూర్తి సహకారం అందిస్తామని వెల్లడించారు. పిహెచ్‌డిసిసిఐ జాతీయాధ్యక్షుడు హేమంత్ జైన్ మాట్లాడుతూ పీహెచ్‌డిసిసిఐ దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తోందని, 55 పారిశ్రామిక విభాగాలు కలిగివుందని వివరించారు. 1.5లక్షలకుపైగా ప్రత్యక్ష పరోక్ష సభ్యులున్నారని తెలిపారు. అక్షయ్ ఎస్‌సి ఈ ఒప్పందం ద్వారా తెలంగాణలోని ఐటి, ఔషధ వస్త్ర పరిశ్రమలకు పెద్దమొత్తంలో ప్రయోజనం కలుగనున్నదని, ఎఫ్‌టిఏ వల్ల ఎగుమతులు పెరిగి ఉద్యోగావకాశాలు కలుగుతాయని చెప్పారు. గౌతమ్ జైన్ మాట్లాడుతూ ఈ ఒప్పందం ఎగుమతిదారులకు ఉపయోగమని, పేపర్‌వర్క్ తగ్గుతుందని, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ మెరుగుపడుతుందని, ఇది విన్-విన్ ఒప్పందమని అభివర్ణించారు. పిహెచ్‌డిసిసిఐ ప్రధాన కార్యదర్శి డా. రంజిత్ మెహతా ఇండియా అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థని, యుకె నుండి మానవ వనరులు టెక్నాలజీ తీసుకురావడం ద్వారా మన ఎంఎస్‌ఎంఇలకు భారీ అవకాశాలు కలుగుతాయని, క్లీన్ ఎనర్జీ లక్ష్యాల కోసం యుకె టెక్నాలజీ ఉపయోగపడుతుందని అన్నారు.



గౌతమ్‌చంద్ జైన్‌ను సత్కరిస్తున్న అతిథులు

## 9న సార్వత్రిక సమ్మెలో బ్యాంక్, బీమా ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలి

**సైఫాబాద్, జూలై 4 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలతోపాటు 4 కొత్త లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కేంద్ర కార్మిక సంఘాల, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 9వ జరిగే దేశవ్యాప్త సమ్మెలో బ్యాంకింగ్, ఇన్సూరెన్స్ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఎఐబిఇఎ జాతీయ కార్యదర్శి బి.ఎస్. రాంబాబు పిలుపునిచ్చారు. సార్వత్రిక సమ్మె సన్నద్ధంలో భాగంగా శుక్రవారం ఎఐబిఇఎ రాష్ట్ర కార్యాలయంలో యునైటేడ్ ఫోరం ఆఫ్ పబ్లిక్ సెక్టార్ యూనియన్స్ (యుఎఫ్‌సియు) రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈ సమావేశానికి పబ్లిక్ సెక్టార్ యూనియన్స్ కో-ఆర్డినేటర్ వి.ఎస్.బోస్ అధ్యక్షత వహించగా, రౌండ్ టేబుల్ సమావేశంలో యుఎఫ్‌పియు కన్వీనర్ ఎన్.వి.రమణ, ఎఐపిఆర్‌డిఎ రాష్ట్ర కార్యదర్శి ఎం.డి.జలాలుద్దీన్, ఎం.శివశంకర్ (జిఐజిఎఐఎ, తెలంగాణ), పి.అజయ్‌కుమార్, పి.ఉదయ్ భాస్కర్ (డిజిఎస్-ఎపిటిబిఇఎఫ్), ఎఐబిఒఇ అధ్యక్షుడు పిఎస్‌పిఆర్ పణికుమార్, జిఐఇఎఐఎ ఆర్గనైజింగ్ సెక్రటరీ సి.కిషన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బి.ఎస్. రాంబాబు మాట్లాడుతూ నూతన ఆర్థిక విధానాల పేరుతో కేంద్ర ప్రభుత్వం తిరగమన పోకడలను అనుసరిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలైన బ్యాంకింగ్, ఇన్సూరెన్స్ రంగాలను ప్రైవేటు పరం చేసేందుకు నిర్వీర్యం చేస్తున్నదని ఆరోపించారు. బ్యాంకింగ్, ఇన్సూరెన్స్ కంపెనీలపై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న తప్పుడు విధానాలకు స్వస్తి పలకాలని డిమాండ్ చేశారు. వి.ఎస్.బోస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ రంగానికి అనేక రాయితీలు ఇస్తూ, కార్మికుల హక్కులను కాలరాస్తున్నదని ఆరోపించారు. 9వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెలో దేశవ్యాప్తంగా 25 కోట్లమంది సంఘటిత, అసంఘిటిత కార్మికులు, రైతులు, బ్యాంకింగ్, బీమారంగ ఉద్యోగులు పాల్గొంటున్నారని చెప్పారు.





రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న బి.ఎస్.రాంబాబు. చిత్రంలో వి.ఎస్.బోస్ కూడా ఉన్నారు

## 6న విఠల్‌నగర్‌లో విఠలేశ్వర ఉత్సవాలు ప్రారంభం

**బేగంబజార్,జూలై 4 ప్రభాతవార్త:** భక్తుల కోరికలు తీర్చే ఆలయంగా జంగల్ విఠోభా స్వామి(పాండురంగస్వామి) ఉస్మాన్‌షాహి విఠల్‌నగర్‌లో ఉన్న చారిత్రాత్మకమైన ఆలయంగా ప్రసిద్దిగాంచింది.ఇక్కడ పూజలు చేస్తే కోరికలు ఫలిస్తాయని భక్తులకు అత్యంత విశ్వాసం ఉన్నందున ఈ ఆలయానికి భక్తులు నిత్యం పెద్ద ఎత్తున్న తరలి వస్తారు.ఈ ఆలయం ఎదురుగానే హన్‌మాన్‌మందిరం ఉంది.ఇక్కడ ప్రతియేటా ఆషాడ మాసంలో ఏకాదశి పూజలతోపాటు రథోత్సవంతోపాటు పాండురంగస్వామి వారిబ్రహ్మోత్సవములు పదిరోజులపాటు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు.జంగల్ విఠోభా దేవాలయానికి ఎంతో చరిత్ర ఉంది. విఠల్‌నగర్ ఉస్మాన్‌షాహిలో ఉన్న జంగల్‌విఠోభా దేవాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విఠలేశ్వర బాల భక్త సమాజం పధాన కార్యదర్శి పి.మాణిక్‌రావు, కోశాధికారివి. పాండు యాదవ్,ఉపాధ్యక్షులు గొవింద్‌మహారాజ్‌లు మాట్లాడుతూ ఈనెల 6వ తేదిన ప్రారంభమై 13వ తేది వరకు కొనసాగుతాయన్నారు.ఆదివారం 6వతేదినతెల్లవారు జామున మహాభిషేకం,పూజహారతి,మహానైవైద్యం,రాత్రి ఏడుగంటలకు పల్లకిసేవ,స్వామి వారికి నూతనంగా తయారు చేసిన ఊయలలో(ఊంజల్)సేవ,వేదసేవ విఠలేశ్వర బాలభక్త మండలి వారిచే భజనలు,కీర్తనలు నిర్వహించడం జరుగుతుందన్నారు.6వ తేదిన తెల్లవారు జామున బ్రహ్మముహుర్తమున మహాభిషేకం,పూజ,హారతి పూజలు కొనసాగుతాయన్నారు.దేవాలయం నుంచి శేషవాహనంపై శ్రీస్వామి వారిని ఆసీనముగా గావించి రథంపై విఠలేశ్వర రుక్మాబాయి రథోత్సవ ఊరేగింపు పురవీధుల్లో కొనసాగుతుందన్నారు.పాండురంగ,రుక్మాబాయి ఊరేగింపు దేవాలయం వరకు ఉంటుందన్నారు.రథోత్సవానికి వివిధ పార్టీలకు చెందిన ప్రజా ప్రతినిధులు విచ్చేయనున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో విఠలేశ్వర స్వామి ఆలయ ప్రతినిధులు బోయినివెంకటేష్‌యాదవ్, వెంటరత్నం, ప్రకాష్‌చారి, ధన్‌రాజ్‌యాదవ్, శ్రీశైలంయాదవ్, గోపి యాదవ్,సాయిరాంయాదవ్,గలిబే విశాల్ పాల్గొన్నారు.

## టిజిఎస్పీడిసిఎల్ డైరెక్టర్లను కలిసిన ప్రైవేట్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్‌అసోసియేషన్

**హైదరాబాద్,జూలై 4,ప్రభాతవార్త:**
తెలంగాణ ప్రైవేట్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల నూతనగా ఏర్పడినటువంటి టీజీఎస్పీడీసీఎల్ డైరెక్టర్లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈమేరకు శుక్రవారం రాష్ట్ర అధ్యక్షుడు జిసి రెడ్డి ఆధ్వర్యంలోని ప్రతినిధుల బృందం కమర్షియల్ డైరెక్టర్ సిహెచ్. చక్రపాణి, ప్రాజెక్టు డైరెక్టర్ శివాజీ, ఫైనాన్స్ డైరెక్టర్ కృష్ణా రెడ్డిని కలిసి పూలమాల శాలువలతో సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు జిసిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా ప్రైవేట్ సెక్టార్‌లో పనిచేస్తున్నటువంటి కాంట్రాక్టర్లు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని వారికి కొద్దిగా వెసులుబాటు కల్పించి ఇప్పుడున్న వండర్ విధానాన్ని, గ్రేడ్ 3 నుండి గేట్ వన్‌కు మార్చాలని విజ్ఞప్తి చేశారు. ఎలక్ట్రికల్ లైసెన్సింగ్ బోర్డు మాజీ సభ్యులు నక్క యాదగిరి మాట్లాడుతూ అనుభవం లేని వ్యక్తులు విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడం వల్ల ప్రమాదాలు, విద్యుత్ వృధా ఎక్కువగా అవుతుందని కావున అనుభవం కలిగిన లైసెన్స్ పొందిన వారి ద్వారా కనెక్షన్లు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. ఎం శ్రీనివాస్ గౌడ్, లైసెన్స్ బోర్డు సభ్యుడు నేమాల బెనర్జీ, మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షులు ఏ. మహేందర్, కోశాధికారి కనకా చారి, జీడిమెట్ల డివిజన్ అధ్యక్షులు వెంకటరెడ్డి. కే మధుసూదన్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.



డైరెక్టర్ చక్రపాణిని సన్మానిస్తున్న నక్కాయాదగిరి, జీసిరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, బెనర్జీ తదితరులు

## సమస్యలపై కమిషనర్‌తో సమావేశమైన మాజీ మేయర్



కమీషనర్ శరత్‌చంద్రతో సమావేశమైన మాజీ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్

**నార్సింగి, జూలై 4 ప్రభాతవార్త :** బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై మాజీ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ శుక్రవారం కమీషనర్ శరత్‌చంద్రతో సమావేశమయ్యారు. మంచినీరు, భూగర్భ డ్రైనేజి, వీధి దీపాలు, సీసీ రోడ్లు, పారిశుద్యం, చెత్త సేకరణ తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మహేందర్‌గౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ ఆదేశాల మేరకు నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారిస్తున్నామన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో వరద నీరు సాఫీగా దిగువ ప్రాంతాలకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని కమీషనర్ శరత్‌చంద్రతో చర్చించామన్నారు. అక్కడక్కడ మ్యాన్‌హోల్లు పగిలిపోయి డ్రైనేజి నీరు రోడ్లపై పారుతుందని, పాడైపోయిన మ్యాన్‌హోళ్లను వెంటనే మరమ్మత్తు చేసి కొత్త వాటిని అమర్చాలని కోరామన్నారు. డ్రైనేజి నీరు, వరద నీరు రోడ్లపై గాని, ఖాళీ ప్లాట్లల్లో గాని నిలువ ఉండకుండా చూడాలని, మట్టితో కట్టిన ఇళ్లు శిథిలావస్థకు చేరుకుంటే వెంటనే కూల్చి వేయాలని సూచించినట్లు వివరించారు. చెత్త నిలువ ఉంటే వర్షాలుకు కుళ్లిపోయి విష జ్వరాలను వ్యాపింపచేసే దోమలు, ఈగలు వృద్ది చెందుతాయని, చెత్త నిలువ ఉండకుండా పారిశుద్య సిబ్బందిని అప్రమత్తం చేయాలని పేర్కొనట్లు మాజీ మేయర్ మహేందర్‌గౌడ్ స్పష్టం చేశారు. తాను కమీషనర్ శరత్‌చంద్ర దృష్టికి తీసుకెళ్లిన సమస్యలన్నింటిని పరిష్కరిస్తానని హామీనిచ్చారని మాజీ మేయర్ తెలిపారు.

## సమ్మేళన సభకు తరలిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**జీడిమెట్ల, జూలై 4, ప్రభాతవార్త**
హైదరాబాద్ లాల్ బహదూర్ స్టేడియంలో శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సారథ్యంలో రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న గ్రామ, పట్టణ స్థాయి కాంగ్రెస్ అధ్యక్షుల సమ్మేళన భారీ బహిరంగ సభకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ముఖ్యతిధిగా విచేస్తున్న సందర్భంగా ఈ భారీ బహిరంగ సభను విజయవంతం చెయ్యడానికి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్, కెకెఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుండి 40 బస్సులు, కార్లు, ద్విచక్ర వాహనాలపై 3వేల మంది కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, డివిజన్,బ్లాక్ అధ్యక్షులు, వార్డు అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు, అనుబంధ సంఘాలు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో బయలుదేరారు.

# బోనాల ఉత్సవాల విశిష్టత మరింత పెరిగింది

**-అత్తెల్లి కుటుంబం నుంచి అమ్మ వారికి తొలిబోనం సమర్పణ**
**-బోనంకు పూజలు చేసిన ఎమ్మెల్యే తలసాని**

**బేగంపేట జులై 4,ప్రభాతవార్త**
బోనాల ఉత్సవాలను రాష్ట్ర పండుగగా ప్రకటించిన తర్వాతనే వాటి విశిష్టత మరింత పెరిగిందని మాజీ మంత్రి,సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.శుక్రవారం రాంగోపాల్‌పేట మాజీ కార్పొరేటర్ అత్తెల్లి అరుణాగౌడ్ కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో ఓల్డ్‌బోయిగూడా లోని వారి నివాసం నుంచి ప్రతి ఏడాది మాదిరిగానే ఈ సంవత్సరం కూడా తొలిబోనాన్ని మహాకాళీ అమ్మ వారికి సమర్పించారు.బోనంకు పూజలు నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ జోగిని శ్యామలకు బోనం ఎత్తారు.శ్యామల బోనం ఎత్తుకుని డప్పు చప్పుళ్లు,నృత్యాలతో సికింద్రాబాద్ లోని శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారికి సమర్పించారు.ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ ఆషాడమాసం ప్రారంభమైతే బోనాల ఉత్సవాలతో జంట నగరాల్లో ఎంతో సందడి కోలాహలంగా ఉంటుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు అత్తెల్లి మల్లిఖార్జున్ గౌడ్,అరుణాగౌడ్,బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్,పద్మారావు నగర్ ఇంచార్జి గుర్రం పవన్‌కుమార్ గౌడ్,నాయకులు టి.శ్రీహరి,మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### ఆలయం వద్ద జాతర కోసం ఏర్పాట్లను పరిశీలించిన ఇన్స్‌పెక్టర్ పరుశురాం.

సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయం వద్ద ఈ నెల 13వ తేదీన ఆషాడ బోనాలు జరగనున్న నేపథ్యంలో మహంకాళీ ఇన్స్‌పెక్టర్ కె.పరుశురాం శుక్రవారం వివిధ శాఖల అధికారులతో కల్సి క్షేత్ర స్థాయిలో పర్యటించి వివరాలు తెల్సుకున్నారు.బోనాల సందర్భంగా తాగునీరు అందుబాటులో ఉంచే ప్రాంతాలు,వైద్య శిభిరాలు నిర్వహించే ప్రాంతం,ప్రసాదం పంపిణీ ,కొబ్బరి కాయలు కొట్టే స్థలం,బారికేడింగ్,ఫైరింజన్ పాయింట్లు ,అంబులెన్స్‌పాయింట్లను ఏర్పాటు చేయాల్సిన స్థలాలను ఆర్ అండ్ బి,జీహెచ్ఎంసీ, హెచ్ఎండబ్ల్యూఎస్,శానిటైజేషన్ తదితర శాఖాధికారులతో వెళ్లి పరిశీలించి గుర్తించారు.ఈ సందర్భంగా ఇన్స్‌పెక్టర్ కె.పరుశురాం మాట్లాడుతూ ఆషాడబోనాల జాతర సందర్భంగా శ్రీఉజ్జయినీ మహాకాళీ ఆలయంతో పాటు ఆలయం వెలుపల దారులలో సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేస్తున్నామని,పటిష్టమైన బధ్రతను ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలియజేసారు.



అత్తెల్లి నివాసం నుంచి బయలు దేరిన తొలిబోనం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే తలసాని.

## ప్రభుత్వ బడుల బలోపేతానికి దాతలు ముందుకు రావాలి

**- గండిపేట మండల విద్యాధికారి విజయ్ కుమార్**

**నార్సింగి, జూలై 4 ప్రభాతవార్త :** ప్రభుత్వ బడుల బలోపేతానికి ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఇస్తుందని, వీటికి తోడుగా దాతలు సహకారం అందిస్తే కార్పోరేట్ విద్యాలయాలకు ధీటుగా విద్యను అందిస్తామని గండిపేట మండల ఎంఇఓ విజయ్ కుమార్ తెలిపారు. శుక్రవారం గంధంగూడలోని ప్రభుత్వ పాఠశాలలో ఓ విద్యా వాలెంటర్‌ను గ్లోబల్, లర్నింగ్ లైట్స్ స్వచ్ఛంద సంస్థలు, కాంగ్రెస్ నేత హరీష్‌గౌడ్ సహకారంతో నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఇఓ మాట్లాడుతూ సమాజంలో ఆర్థికంగా బలంగా ఉన్న వారు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సర్కారు బడులలో వసతుల మెరుగుకు ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. హరీష్‌గౌడ్ చేస్తున్న సహకారం మరువలేనిదని, పేద విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలన్న ఆయన తపనకు భేష్ అన్నారు. అనంతరం హరీష్‌గౌడ్ మాట్లాడుతూ ఈ పాఠశాలలో విద్యా వాలెంటర్‌తో పాటు విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, బుక్కుల భద్రపర్చుకునేందుకు అల్మారాలు, తాగునీటి కోసం ఆర్ఓ ప్లాంటు, స్మార్ట్ క్లాస్‌లు నిరాటంకంగా జరిగేందుకు ఇంటర్‌నెట్ సౌకర్యం, మధ్యాహ్న భోజనం కోసం డైనింగ్ హాల్, వాల్ పేయింటింగ్స్, స్కూల్ భవనం మొత్తం పేయింటింగ్‌లతో పాటు అవసరమైన ఇతర వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు యశోద, నాయకులు పాండు, కాంటెస్టెడ్ కార్పోరేటర్ రాంప్రసాద్‌రావ్, యుఎస్‌టి గ్లోబల్ కంపనీ సీఎస్ఆర్ టీం, లర్నింగ్ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



గంధంగూడలోని ప్రభుత్వ పాఠశాలలో దాతల సహకారంతో విద్యా వాలెంటర్‌ను నియమిస్తున్న ఎంఇఓ విజయ్ కుమార్.

### బ్రిటీష్ పాలనను ఎదిరించిన ధీశాలి అల్లూరి : సతీష్ రావు



అల్లూరి సీతారామరాజు విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న సతీష్ రావు

**కెపిహెచ్బి కాలనీ, జూలై 4, ప్రభాతవార్త**
స్వతంత్ర సమరయోధులు అల్లూరి సీతారామరాజు 128వ జయంతి సందర్భంగా శుక్రవారం కెపిహెచ్బి కాలనీలోని అల్లూరి విగ్రహానికి బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు స్వాతంత్ర్య సమరయోధుల చరిత్రలో చిరస్మరణీయ స్థానం దక్కించుకున్న మహనీయుడు సీతారామరాజు అని కొనియాడారు. బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గిరిజన ప్రాంతాల్లో ఎదిరించిన గొప్ప వీరుడనీతన 27 ఏళ్ల చిన్న వయసులోనే ధైర్యంతో, దేశభక్తితో బ్రిటిష్ అధికారులపై గెరిల్లా యుద్ధాలు చేసి, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో చిరస్థాయిగా నిలిచారని ఎర్రబెల్లి సతీష్ రావు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుబ్బరాజు, పి.ఎస్ రాజు, వి.ఎల్ నర్సింహారావు, సాయి గౌడ్, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### మార్కెట్ కమిటి ఉద్యోగిపై దాడిని ఖండించిన టిఎన్‌జిఓ కేంద్ర సంఘం



సంచాలకులు సురేంద్రమోహన్‌ను కలిసి వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

**గన్‌ఫౌండ్రి,జూలై 4ప్రభాతవార్త:** వ్యవసాయ మార్కెట్ కమిటి మహబూబ్‌నగర్ కార్యదర్శి బాస్కర్‌పై వైస్ చైర్మన్ విజయ్‌కుమార్‌పై దాడిన్ని తెలంగాణ నాన్‌గజిటెడ్ కేంద్ర సంఘం తీవ్రంగా ఖండించారు.ఈసందర్భంగా రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు,సంచాలకులు సురేంద్రమోహన్‌ను కేంద్ర సంఘం నాయకత్వంలో కలిసి జరిగిన సంఘటన గురించి విన్నవించారు.వెంటనే వైస్‌చైర్మన్‌ను వెంట నే పదవి నుంచి తొలగించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్‌ఎస్.ఎం.ముజీబ్ హుస్సేనీ, సహ అధ్యక్షులు వెంకటేశం,సెంట్రల్ యూనియన్ కార్యదర్శి సంతోష్,అశోక్,శ్రీనివాస్,వెంకట్‌రెడ్డి,విజయ్‌కిషోర్,రేవంత్,శ్రీకాంత్,రవికుమార్,ఖలీద్,మురళీ తదితరులు పాల్గొన్నారు.

### మాల సంఘం ఐక్యత కోసం కృషి చేస్తా : బేర బాలకిషన్



గ్రేటర్ హైదరాబాద్ మాల సంఘాల జె.ఎ.సి అధ్యక్షునిగా బేర బాలకిషన్ ఎన్నిక

**అఫ్జల్‌గంజ్,జూలై 4ప్రభాతవార్త:** గ్రేటర్ హైదరాబాద్ మాల సంఘాల జెఏసి అధ్యక్షునిగా బేర బాలకిషన్ బాలన్న ఎన్నికయ్యారు.ఈమేరకు హైదరాబాద్ నగరంలోని 15 మాలల సంఘాల సమావేశమై రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మందల బాస్కర్ ఆద్వర్యంలో బేరా బాలకిషన్‌ను ఎన్నుకున్నారు. ఈసమావేశంలో ఛీఫ్ కోఆర్డినేటర్ తాళ్లపల్లిరవి,సహ అధ్యక్షులు చెరుకు రామచందర్,కన్వీనర్‌గా నల్లాల కనకరాజు,వర్కింగ్ చైర్మన్‌గా మంత్రి నరసింహయ్య,సిద్దిపేట భీంసేనా ముఖ్య సలహాదారులుగా న్యాయవాది కొరివి వేణుగోపాల్,రావుల అంజయ్య,ఉస్మానియా ప్రొఫెసర్ సావిన్‌సౌదా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా బేరబాలకిషన్ మాట్లాడుతూ .త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిన్ని కలిసి తమ డిమాండ్ల సాధన కొరకు కలిసి వినతిపత్రం సమర్పిస్తామన్నారు.అంతేకాకుండా మంత్రిగా భాద్యతలు చేపట్టిన డాక్టర్ వివేక్ వెంకట్‌స్వామిన్ని మాల జెఏసి ఆద్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు.

## పేదల పెన్నిధి వంగవీటి మోహన రంగా



వంగవీటి మోహన రంగాకు నివాళులర్పిస్తున్న శంభీపూర్ క్రిష్ణ

**దుండిగల్, జూలై 4, ప్రభాతవార్త**
పేదల పెన్నిధి వంగవీటి మోహన రంగా అని శంభీపూర్ క్రిష్ణ అన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి ప్రగతి నగర్‌లో శుక్రవారం వంగవీటి మోహన రంగా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ పాల్గొని రంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గాజుల సుజాత, మాజీ కోఆప్షన్ సభ్యులు చంద్రగిరి సతీష్, కమిటీ సభ్యులు పృథ్వీ, బోనం నాయుడు, మల్లేశ్వర్ రావు, సుధాకర్, లచ్చిబాబు, జైరాం, రంజిత్, శివ, నాగరాజు, కమిటీ సభ్యులు స్థానికులు, పాల్గొన్నారు.

### పెద్దమ్మ తల్లి అమ్మ వారికి బంగారు బోనం సమర్పణ



కార్యక్రమంలో పాల్గొన్న ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటి అధ్యక్షులు రాఘవేందర్

**చార్మినార్,జూలై 4 ప్రభాతవార్త :** ఆషాడ మాస బోనాలు జాతర ఉత్సవాలు సందర్భంగా శుక్రవారం భాగ్యనగర్ బోనాల ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటి అధ్యక్షులు గోపిశెట్టి రాఘవేందర్ ఆధ్వర్యంలో హరిబౌలిలోని అక్కన్న మాదన్న శ్రీ మహంకాళి మందిరంలో అమ్మ వారికి పూజలు నిర్వహించారు.అనం తరం జోగినీ అవికాదేవి ఊరేగింపుగా వెళ్లి జూబ్లీహిల్స్‌లోని పెద్దమ్మ తల్లి అమ్మ వారికి బంగారు బోనం సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు మాణిక్ ప్రభు గౌడ్,శ్రీ ధర్,గురునాధ్ రెడ్డి,శ్రీకాంత్,వేణు గోపాల్,వివిధ దేవాలయాల కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.హరిబౌలిలోని అక్కన్న మాదన్న ప్రార్ధన మందిరంలో శుక్రవారం మాతృ మూర్తులచే రెండవ శుక్రవారం సామూహిక కుంకు మార్చన కార్యక్రమం వైభవంగా జరిగింది.దాదాపు 400 మంది మహిళలు కుంకు మార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షులు డి.ప్రభాకర్,ప్రతినిధులు రాజారత్నం, ఏ.సతీష్, ఎస్.పి.క్రాంతి కుమార్,ఎం.కృష్ణ,జోగేందర్,వినోద్,శేఖర్ యాదవ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

### పారిశుధ్య కార్మికులకు రక్షణ కిట్లు అందజేత



రక్షణ కిట్లను పంపిణీ చేస్తున్న డిప్యూటీ మేయర్

**తార్నాక, జులై 4 ప్రభాతవార్త :** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసి) సికింద్రాబాద్ సర్కిల్‌కు చెందిన పారిశుధ్య కార్మికులకు రక్షణ కిట్లను శుక్రవారం డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి, జిహెచ్ఎంసి సికింద్రాబాద్ సర్కిల్ అసిస్టెంట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ (డెప్యూటీ ఇ.ఈ.) వెంకటేష్ నీల తో పాటు పలువురు పారిశుధ్య ఉద్యోగులు హాజరయ్యారు.

# భూభారతి, పెండింగ్ ఎల్ఆర్ఎస్ లను పూర్తి చేయాలి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 4, ప్రభాతవార్త:** భూభారతి ధరఖాస్తులు, రేషన్‌కార్డులు, ఎల్ఆర్ఎస్ పెండింగులను త్వరితగతినపరిష్కరించాలని, అవసరమైనచోట్ల మీసేవా కేంద్రాలను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరు మిక్కిలినేని మను చౌదరి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో భూభారతి, రేషన్‌కార్డులు, ఎల్ఆర్ఎస్ అంశాలపై నిర్వహించిన సమీక్షా సమావేశానికి అదనపు కలెక్టర్లు రాధికాగుప్తా, విజయేందర్‌రెడ్డిలతో కలిసికలెక్టర్‌మనుచౌదరిహజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలాల, మున్సిపాలిటీల వారిగి భూభారతి, రేషన్‌కార్డులు, ఎల్ఆర్ఎస్ పెండింగ్‌కు గల కారణాలను తహశీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లను అడిగి తెలుసుకున్నారు. భూవిధాలకు సంబంధించిన కోర్టుకేసులు, లిటిగేషన్‌లో ఉన్న ప్రభుత్వభూములను పిజికల్ పోజిషన్ పరిశీలించి తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. జిల్లాలోని ప్రభుత్వభూములను కబ్జాకు గురికాకుండా కాపాడాలని తహశీల్దార్లను ఆదేశించారు. రేషన్‌కార్డుల ధరఖాస్తును పరిశీలించి అరు ్లైన వారికి త్వరిత గతిన మంజూరు చేయాలని. ఎల్ఆర్ఎస్ ధరఖాస్తులపై సమీక్ష నిర్వహిస్తూ ప్రక్రియపూర్తి చేసిన వారికి ప్రొసిడింగ్స్ అందించాలని, ప్రజావాణిలో వచ్చిన వినతిపత్రాలనుకూడాచాలావరకు పెండింగ్‌లో ఉన్నాయని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈసమావేశంలో డిఆర్ఓ హరిప్రియ, లోఫీసర్ చంద్రావతి, ఆర్‌డిఓలు వెంకట ఉపేందర్‌రెడ్డి, శ్యాంప్రకాష్, జిలా ్లపౌరసరఫరాలఅధికారి శ్రీనివాస్‌రెడ్డి, తహశీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రైతు గుర్తింపు కార్డులకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి



**చౌడపూర్ జూలై 4 ప్రభాతవార్త :** మండల పరిధిలోని మందిపాల్ గ్రామంలో శుక్రవారం ఫార్మర్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని ఏఈఓ విశ్వనాథ్ చేపట్టారు. 31 డిసెంబర్ 2024 వరకు భూ పట్టాదారు పాస్ పుస్తకం వచ్చిన రైతులందరూ తప్పకుండా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, రెవెన్యూ శాఖ ద్వారా సేకరించిన భూ యాజమాన్య వివరాలను ఆధార్ కార్డు సంఖ్య కి అనుసంధానం చేస్తూ, రైతుకు గుర్తింపు కార్డును కేటాయించడం జరుగుతుందన్నారు. కేంద్రప్రభుత్వపథకాలకు ఫార్మర్ రిజిస్ట్రీని అనుసంధానం చేయాలని, పీఎం కిసాన్ లబ్ధిదారులకు లబ్ది పొందుటకు ప్రామాణికంగా ఫార్మర్‌రిజిస్ట్రీలో నమోదు తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసిందన్నారు. రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవడానికి, భూ పట్టాదార్ పాస్ బుక్, ఆధార్ కార్డు సంఖ్య, ఆధార్ కార్డు కు అనుసంధానం (లింక్) ఉన్న మొబైల్ వెంట తీసుకురావాలని తెలిపారు.

## పశువులకు ముందస్తుగా టీకాలు వేయించాలి



**షాబాద్, జూలై 4, ప్రభాతవార్త:** పశువులకు సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ముందస్తుగాటీకాలువేయించాలనిషాబాద్, రేగడి దోస్వాడ పశువైద్యాధికారులు స్రవంతి, చంద్రశేఖర్ రెడ్డిలు అన్నారు. శుక్రవారం షాబాద్ మండల పరిధిలోని కురువగూడ, ఊబగుంట గ్రామాల్లో పశువులకు లంపి స్కిన్ వ్యాధి నివారణ టీకాలను వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పశుల వ్యాధి నివారణ కోసం ప్రభుత్వం ఉచితంగా టీకాలను వేస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులందరూ వినియోగించుకోవాలని కోరారు. వైద్య సిబ్బంది కృష్ణమూర్తి, బాలరాజు, రాణి, ఉన్నారు.

## భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు..



**షాబాద్, జూలై 4, ప్రభాతవార్త:** హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో జరుగుతున్న కాంగ్రెస్ బహిరంగ సభకు షాబాద్ మండలం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. శుక్రవారం గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున కరిగే హాజరవుతున్న సభకు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వెళ్లడం ఆనందంగా ఉందన్నారు

## బిసిల హక్కుల కోసం సంఘటితం కావాలి



**షాబాద్, జూలై 4, ప్రభాతవార్త:** బీసీలు తమ హక్కుల సాధన కోసం సంఘటితం కావాలని ఆ సంఘం జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో బీసీ సేన గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా మధు, ఉపాధ్యక్షులుగా పోచయ్య, ప్రధాన కార్యదర్శిగా సుభాన్, సభ్యులుగా కృష్ణ, జనార్దన్, రమేష్, స్వామిలను ఎన్నుకొని నియామక పత్రాలను అందజేశారు. బీసీల హక్కుల సాధనకోసం బీసీ సేన కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో దయాకర్ చారి, బాలరాజ్, గణేష్, మల్లేష్, నర్సింలు, కృష్ణ, కుమార్, ప్రభాకర్, యాదగిరి, గోపాల్, తదితరులు పాల్గొన్నారు. ఫోటో 6 బీసీ సేన నూతన కమిటీకి నియామక పత్రాన్ని అందజేస్తున్న బర్క కృష్ణ

## విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు




**షాబాద్, జూలై 4, ప్రభాతవార్త:** విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని పలువురు నేతలు సూచించారు. శుక్రవారం బొంతపల్లి రాములుగుప్తా మల్లమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు హైతాబాద్ ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా విద్యార్థులకు నోటు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా బొంతపల్లి విద్యాసాగర్ బొంతపల్లి వీరయ్య బొంతపల్లి వీరేశం, తాళ్లపల్లి హై స్కూల్, చందన వెల్లి, ఏట్ల ఎర్రవల్లి, రుద్రవరం ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా విద్యార్థులకు నోటు పుస్తకాలు అందించారు. ఈ కార్యక్రమంలో, శేషయ్య సార్, మాజీ సర్పంచ్ నర్సింలు, కర్ణాకర్ గుప్తా, ఆంజనేయులు గుప్తా, రవి గుప్తా, నరాల పూర్ణచంద్రగుప్త, శ్రీనివాస్ గుప్తా, హెడ్మాస్టర్ మధుసూదన్ రెడ్డి సార్, మీరంపల్లి సుధాకర్, యాదగిరి, చందన వెల్లి మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, అడ్వకేట్ బాలకృష్ణ, సమద్, బోనాల వెంకటేష్, మీరంపల్లి బాలరాజ్, కవిత, సుజాత, ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్ రెడ్డి ఉపాధ్యాయులు కిరణమై సంగమేశ్వర్ రెడ్డి నాగిరెడ్డి గ్లోరీ మంజుల శోభారాణి మొగులయ్య బాలకృష్ణ లలిత దుర్గా భవాని సీతా భాయ్, తదితరులు పాల్గొన్నారు.

### ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డీఎంహెచ్ఓ

**దౌల్తాబాద్, జూలై 4, ప్రభాతవార్త:**



వికారాబాద్‌జిల్లా దౌల్తాబాద్ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖఅధికారిని శ్రీమతి లలితా దేవిశుక్రవారం రోజు ఆకస్మి కంగా సందర్శించి తనిఖీ చేశారు. డీఎంహెచ్ఓగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారిగా దౌల్తాబాద్ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పిహెచ్‌సి సిబ్బందికి తగుసూచనలు చేశారు. డాక్టర్ రవీంద్ర యాదవ్, డిపిఓ మహేష్, ఎఓ డాక్టర్ ప్రవీణ్‌కుమార్, పిహెచ్‌సి వైద్యాధికారిని డాక్టర్‌అమూల్య ప్రియదర్శిని, సూపర్వైజర్ రఫీ, పిహెచ్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

## రైతాంగ పోరాట తొలియోధుడు దొడ్డి కొమరయ్య



**షాబాద్, జూలై 4, ప్రభాతవార్త:** దున్నేవాడిదే భూమి అని రైతాంగ పోరాటం చేసిన తెలంగాణ ప్రాంత తొలియోధుడు దొడ్డి కొమరయ్య ఆశయాలను నెరవేర్చుదామని కురుమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాపోలు నర్సింలు, మండల అధ్యక్షుడు మద్దూర్ పాండులు అన్నారు. షాబాద్ మండల కేంద్రంలో దొడ్డి కొమరయ్య వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి శుక్రవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నవాబు పాలనలో తెలంగాణ సాయుధ పోరాటం చేసి దున్నేవాడిదే భూమి అనే నినాదంతో ముందు పోయారన్నారు. ఆయన చేసిన పోరాటాలతోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రానికి అంకురార్పణ ఏర్పడిందని తెలిపారు. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని తెలంగాణ రైతు అభివృద్ధికి కృషి చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ ఉపాధ్యక్షులు క్యామ నారాయణ, నాయకులు జంగయ్య, సత్యనారాయణ, ఒగ్గురాజు, బర్క సాయిలు, బర్క నరేందర్, మల్లేష్, శ్రీనివాస్, సత్తయ్య, గవ్వల రాజు కుమార్, శ్రీశైలం, తదితరులు, పాల్గొన్నారు.

## విద్యా హక్కు చట్టాన్ని ప్రతి బిడ్డకు ప్రభుత్వాలు అమలు చేయాలి

**సైఫాబాద్, జూలై 4 ప్రభాతవార్త:** సమున్నతమైన ఆదర్శాలతో పట్టాలెక్కిన విద్యా హక్కు చట్టం ప్రతి బిడ్డకు విద్యను ప్రాథమిక హక్కుగా మార్చిందని, ఈ చట్టాని సమర్థవంతంగా ప్రభుత్వాలు అమలు చేయాలని ఎం.వి.ఫౌండేషన్ కార్యదర్శి ఆర్.వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఏలాంటి వివక్ష లేకుండా అందిరికి విద్య హక్కు చట్టబద్ధంగా హామీ ఇవ్వబడిందని, విద్య హక్కును గౌరవించడం, రక్షించడం, నేరవేర్చడం రాష్ట్రా బాధ్యతని చెప్పారు. ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో 'ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, ఫీజుల దోపిడిలపై నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశానికి ఆప్ రాష్ట్ర నాయకుడు బుర్ర రాముగౌడ్ అధ్యక్షత వహించారు. వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య కోసం బడ్జెట్‌లో 10 నుంచి 15 శాతం కేటాయిస్తే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించవచ్చునని, విద్య హక్కు చట్టంలో భాగంగా కెజి నుంచి పిజి వరకు ఉచితంగా విద్యను అందించవచ్చునని చెప్పారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం.డి.అబ్బాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్య హక్కు చట్టాన్ని అమలు చేయకపోవడం వల్లనే విద్యార్థులకు తీరని అన్యాయం జరుగుతున్నదన్నారు. ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ సామాన్య విద్యార్థులకు విద్య అందని ద్రాక్షగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. 6 నుంచి 14 ఏళ్ళ లోపి పిల్లలకు ఉచితంగా నిర్బంధవిద్యను అందించవలిసి ఉందన్నారు. ఈ సమావేశంలో తల్లిదండ్రుల సంఘం అధ్యక్షురాలు జి.భాగ్యమ ్మ, కాసాని శ్రీనివాస్, కాచం సత్యనారాయణగుప్తా, డి.ప్రకాష్ పాల్గొన్నారు.

## డ్యూటీకి వెళ్ళిన వ్యక్తి అదృశ్యం

జగద్గిరిగుట్ట, జూలై 4, ప్రభాతవార్తడ్యూటికి వెళ్ళిన వ్యక్తి అదృశ్యమైన సంఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కటారం రవి తన భార్య శ్రావణితో కలిసి జగద్గిరిగుట్ట శ్రీనివాస్ నగర్‌లో నివాసం ఉంటున్నాడు. రోజులాగే ఈ నెల 2వ తేదీన ఉదయం సుమారు 10గంటలకు డ్యూటికి వెళ్లాడు. రాత్రి ఇంటికి రాకపోయేసరికి భార్య శ్రావణి ఫోన్ చేయగా, స్విచ్ ఆఫ్ వచ్చింది. కొద్దిసేపటి తరువాత రవి వేరే ఫోన్ నంబర్ నుండి శ్రావణికి ఫోన్ చేసి ఒక గంటలో ఇంటికి వస్తాను అని చెప్పాడు. ఎంతకు ఇంటికి రాకపోయే సరికి శ్రావణి అదే నంబర్ ఫోన్ చేయగా ఆ ఫోన్ నంబర్ గల వ్యక్తి బొల్లారం - బాచుపల్లి బస్సులో ఎక్కి తన ఫోన్‌లో బ్యాలెన్స్ లేదని తన నంబర్ నుంచి ఫోన్ చేసినట్లు తెలిపాడు. తెలిసినవారిని, చుట్టూ ప్రక్కల విచారించినా ఆచూకి లభించలేదు. తనభర్త ఆఫీస్ గురించి ఎటువంటి విషయాలు తెలియవని శ్రావణి పోలీసులను ఆశ్రయించింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## తృటిలో తప్పిన ప్రమాదం..

**జీడిమెట్ల, జూలై 4, ప్రభాతవార్త**

సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో రోడునడ ప్రమాదం జరిగింది. రెడీమిక్స్ లారీ ఓ కారును ఢీ కొట్టింది. అదృష్టవశాత్తు ప్రమాదం తృటిలో తప్పింది. కారు డ్రైవర్ ఒక్క క్షణంలో ప్రాణాలతో బయటపడ్డాడు. నో ఎంట్రీ టైంలో ఈ విధంగా రడీమిక్స్ లారీలు రోడ్డుపై తిరగడం ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు..

**నిజాంపేట్, జూలై 4, ప్రభాతవార్త :** మయూరి నగర్ సబ్‌స్టేషన్ పరిధిలో..11కేవీ కెటిఆర్ కాలనీ ఫీడర్‌లో నేడు ఉదయం 10 గంటల నుండి 10:30 గంటల వరకు కెటిఆర్ కాలనీ, కెఎన్ఆర్ కాలనీ, శ్రీనివాస్ కాలనీలలో విద్యుత్ ఉండదు. ప్రశాంతిహిల్స్ సబ్ స్టేషన్ పరిధిలో..11కేవీ బృందావన్ హిల్స్ ఫీడర్‌లో ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు మధురానగర్ ఫేజ్ 1,2, బృందావన్ కాలనీలలో విద్యుత్ ఉండదని ఏఈ ఓ ప్రకటనలో తెలిపారు. 11కేవీ కోకో కోలా ఫీడర్‌లో ఉదయం 11 గంటల నుండి రాత్రి 11:30 గంటల వరకు సాయి అనురాగ్ కాలనీ, కోకో కోలా పారిశ్రామిక ప్రాంతంలో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

## వివేకానందుని బోధనలు ఆచరణీయం



**ఘట్‌కేసర్, జూలై 4, ప్రభాతవార్త:** స్వామి వివేకానంద జీవితం యువతకు ఆదర్శనీయమని బిజెపి రాష్ట్రకార్యవర్గసభ్యులు-మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ అవుషాపూర్‌లో శుక్రవారం స్వామి వివేకానంద వర్ధంతిని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన విగ్రహానికి సుదర్శన్‌రెడ్డితో పాటు పలువురు నాయకులు పూలదండలు వేసి నివాళులు అర్పించారు. ఆధునిక భారతదేశ చరిత్రలో హింధూ సాంప్రదాయాలను పునరుజ్జీవనం కోస పాటుపడిన రూపశిల్పిగా స్వామి వివేకానంద చరిత్రలో నిలిచిపోయారని సుదర్శన్‌రెడ్డి కొనియాడారు. వివేకానంద భోధించిన విషయాలను యువత పాటించి సమాజ హితం కోసం పాటుపడాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలోమాజీ ఎంపిటిసి సభ్యులు ఏనుగు లక్ష్మారెడ్డి, నాయకులు సత్యనారాయణ, లక్ష్మణ్‌యాదవ్, నదానంద రెడ్డి, మచ్చేందర్ రెడ్డి, భానుయాదవ్, సాయిలు, మహేశ్, కృష్ణయాదవ్, రాజశేఖర్‌రెడ్డి, బాలుయాదవ్, రమేశ్‌నాయుడు, నరేశ్, శ్రీనివాస్, ముత్యాలు, వెంకటేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య

**చిక్కడపల్లి, జూలై 4 ప్రభాతవార్త:** జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య చరిత్ర ఉన్నంతకాలం ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారని వక్తలు కీర్తించారు. శుక్రవారం రామ్‌నగర్ ఈసేవా వద్ద జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య స్మారక సంస్థ, చారిటబుల్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కెహెచ్.ఎస్.జగదాంబ, చైర్‌పర్సన్ కోడూరి శ్యామలరావు ఆధ్వర్యంలో మహనీయుడు పింగళి వెంకయ్య 62వ జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, టిపిసిసి కార్యదర్శి జిఎన్ కేశవ్, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రొయ్యూరి శేషసాయి, ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి బంగారు ప్రశాంత్, కార్యదర్శి సుధాకర్‌రెడ్డి, పద్మ, హేమ, కర్రా వెంకటేష్, విజయ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఠాగోపాల్ మాట్లాడుతూ మహోన్నత వ్యక్తి పింగళి వెంకయ్య అని, గాంధేయవాదిగా, జాతిపిత మహాత్మగాంధీచే మన్ననలు అందుకున్నారన్నారు.

## మానవుల జీవితాల్లో వెలుగులు నింపేవారు డాక్టర్లు

**ముషీరాబాద్, జూలై 4 ప్రభాతవార్త:** జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ముషీరాబాద్‌లోని భవిత సెంటర్‌లో శుక్రవారం డా.హిప్నో కమలాకర్స్ మైండ్ అండ్ పర్సనాలిటి, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం కొనసాగింది. లయన్స్ క్లబ్ 320 డిస్ట్రిక్ గవర్నర్ డాక్టర్ జి.మహేంద్రకుమార్, డాక్టర్ ఎం.మనోజ్‌రెడ్డి పాల్గొని శిబిరంలో రోగులకు, పిల్లలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో లయన్ విజేటి విద్యాసాగర్, లయన్ సిహెచ్ గోపాలకృష్ణ, వనితా భారత్ అధ్యక్షురాలు జి.కృష్ణవేణి, జి.లక్ష్మి, జయశ్రీ, డా.హిప్నో పద్మా కమలాకర్ తదితరులు పిల్లలకు పోషకాహారాలు, పండ్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్లు సూర్యుడు లాంటివారని, సూర్యుడు అంధకారాన్ని తొలగించి వెలుగును నింపినట్లే డాక్టర్లు మానవ జీవితాల్లో ఆరోగ్యపు వెలుగులు పంచుతారని చెప్పారు. డాక్టర్లు అంటే మనల్ని రక్షించి ప్రాణాలకుదారిచూపేవారని, వారుచేసేత్యాగం, సేవలు మరువలేనివని అన్నారు.

## శీను నాయక్ ను అరెస్టు చేసిన ఓయూ పోలీసులు

**తార్నాక, జూలై 4 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం చట్టబద్ధమైన జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని పలు విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చిన నేపథ్యంలో శుక్రవారం ఉస్మానియా యూనివర్సిటీ ఆవరణలో బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి శ్రీను నాయక్ ను పోలీసులు అరెస్టు చేసి ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ కి తరలించారు.

### దేశం కోసం ప్రాణాలర్పించిన యోధుడు అల్లూరిః జంపన ప్రతాప్

**కంటోన్మెంట్, జూలై 4 ప్రభాతవార్తః** సాయుధపోరాటం ద్వారానే దేశానికి స్వాతంత్రం సిద్దిస్తుందని నమ్మి బ్రిటిష్ సామ్రాజ్యాన్నే గడగడలాడించి దేశం కోసం ప్రాణాలనుఅర్పించిన ధీరుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అని కంటోన్మెంట్ బోర్డ్ మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ అన్నారు. న్యూ బోయినపల్లి వివేకానంద వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బోయినపల్లి ప్లే గ్రౌండ్ వద్ద అల్లూరి సీతారామరాజు 128వ జయంతి కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జంపన ప్రతాప్ అల్లూరి చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా . నేటి యువత అల్లూరి ఆశయాలను కొనసాగిస్తూ దేశ భక్తిని పెంపొందించుకోవాలని కోరారు. అనంతరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోటుబుక్స్. బిస్కెట్స్ పంపిణి చేసారు. ఈ కార్యక్రమం లో అసోసియేషన్ అధ్యక్షుడు మద్ది భాస్కర్‌రెడ్డి, శశిరాజ్ యాదవ్, మల్లెశ యాదవ్, దాదారావు, గడ్డం సామ్యూల్. కృష్ణ, మహావీర్ చంద, ముత్యాలు, వరప్రసాద్, బండి శ్రీను, యాదగిరి, సాయిబాబాయదవ్, నర్సింగ్, రాజు, సురేష్ పాల్గొన్నారు.

### అడ్డగుట్ట నుంచి ఎల్బీస్టేడియంకు తరలివెళ్లిన కాంగ్రెస్ నేతలు : మోహన్

**అడ్డగుట్ట, జూలై 4 ప్రభాతవార్త:** ఎల్బీస్టేడియంలో కాంగ్రెస్ తలపెట్టిన గ్రామ శాఖ అధ్యక్షులు సమ్మేళనానికి శుక్రవారం అడ్డగుట్ట డివిజన్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రధాన కార్యదర్శి ఎం.మోహన్ ఆధ్వర్యంలో అడ్డగుట్ట తుకారాంగేట్ నార్త్‌లాలాగూడ ప్రాంతాల నుంచి వందలాది మంది కాంగ్రెస్ నాయకులు తరలివెళ్ళారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆర్.సుందర్‌రాజన్, వెంకటేశ్ యాదవ్, రజాక్ రాహుల్ పాల్గొన్నారు.

## కార్యాలయ భవనాన్ని నాణ్యతతో నిర్మించాలి



**పరిగి, జూలై 4 ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా, పరిగి మండల మండల తహసిల్దార్ కార్యాలయ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు.. శుక్రవారం పరిగి పట్టణ కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న తహసిల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగాతనిఖీచేసి, నిర్మాణపనులను, కార్యాలయ ఆవరణ పరిసరాలను కలెక్టర్‌పరిశీలించారు. కార్యాలయంనిర్మాణ పనులను నాణ్యతతో చేపట్టాలని, అదేవిధంగా కార్యాలయ ఆవరణలో సుందరీకరణకు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.

## మధ్యాహ్నభోజన కార్మికుల సమస్యలను తీర్చాలి

**ఘట్‌కేసర్, జూలై 4, ప్రభాతవార్త:** ఈనెల 9న తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నేపథ్యంలో సిఐటియు నాయకులు ఎంఈఓకు నోటీసు అందజేశారు. ఘట్‌కేసర్‌లోని ఎంఆర్సీ భవనంలో ఎంఇఓ శ్రీధర్‌ను కలిసిన సిఐటియు నాయకులు చింతల యాదయ్య, ఎన్.సబితలు మాట్లాడుతూ సమ్మెకు సహకరించాలని కోరారు. పోరాటల ద్వారా సాధించకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్స్‌గా తీసుకొచ్చి వాటి అమలు కోసం కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని తెలిపారు. కార్మికులకు కనీస వేతనం రూ.26,000లు ఇవ్వాలని మధ్యాహ్న భోజనాన్ని స్వచ్ఛంధ సంస్థలకు ఇచ్చే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు. భోజన కార్మికులకు గుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాలని, గ్యాస్‌సబ్సీడీ ఇవ్వాలని, గుర్తింపు కార్డులు, ప్రమాధభీమా కల్పించాలని విజ్ఞప్తి చేశారు. సీఐటియు ఘట్‌కేసర్ మండల కమిటీ నాయకులు బి.పుష్ప, శ్రీనివాస్, యాదగిరి, చంద్రమోహన్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ స్తంభం ఏర్పాటు..లైన్ మరమ్మత్తు

**ఘట్‌కేసర్, జూలై 4, ప్రభాతవార్త:** పదవిలో లేకున్నా ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తామని ఘట్‌కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్ అ న్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కెఎల్ఆర్‌నగర్‌లో విద్యుత్ సిబ్బంది కరెంట్ స్తంభం ఏర్పాటు చేసి లైన్ మరమ్మత్తు పనులు చేశారు. ఇక్కడ కొన్ని రోజుల నుంచి విద్యుత్ లైను కిందకు వంగి ఉండగా చేతికి తాకే ఎత్తులో ఉండటంతో స్థానికులు మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్, మాజీ వార్డుసభ్యులు కొత్తకొండ వెంకటేశ్‌లకు తెలియజేశారు. వారు పరిశీలించి విద్యుత్ ఏఈ యశ్వంత్‌కుమార్‌కు సమాచారం ఇవ్వగా ఆయన స్పందించి క్రేన్ సహాయంతో కొత్త కరెంట్ స్తంభాన్ని ఏర్పాటు చేయించి లైనింగ్ సక్రమంగా చేయగా కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యుత్ పనులను పరిశీలించిన మాజీ సర్పంచ్ యాదగిరియాదవ్ విద్యుత్ సిబ్బందితో మాట్లాడి కరెంట్ సమస్యలు ఉంటే పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు కల్గకుండా చూడాలని సూచించారు.

## బంగారు పతకం సాధించిన ప్రణతిలాలిత్యకు సన్మానం

**ఘట్‌కేసర్, జూలై 4, ప్రభాతవార్త:** అథ్లెటిక్స్‌లో బంగారు పతకం సాధించిన ప్రణతిలాలిత్యను మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ అభినందించారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌కు చెందిన ఏర్రోళ్ల మురళీ కూతురు ప్రణతిలాలిత్య అథ్లెటిక్స్ హర్డ్స్‌లో ప్రథమ స్థానం పొందగా బంగారు పతకం అందించారు. 23వ జాతీయ జూనియర్ అండర్-20 ఫెడరేషన్ చాంపియన్‌షిప్ 2025లో ప్రణతిలాలిత్య 100 మీటర్ల హర్డ్స్ విభాగంలో 14.42 సెకన్లలో గమ్యాన్ని చేరుకొగా ప్రథమస్థానం పొంది బంగారు పతాకాన్ని సాధించాంది. ఈసందర ్భంగా అవుషాపూర్‌లోని మాజీ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి నివాసంలో ఆమెను సన్మానించి అభినందించిన అనంతరం ఎంపీ రాజేందర్ నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఎంపీ ఈటల ఆమెను అభినందించి సన్మానించారు. భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయికి వెళ్లి పతకాలు సాధించాలని ఆయన ఆకాక్షించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపి-బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఏనుగు సుదర్శన్‌రెడ్డి, మురళీ, మల్లేశ్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ఘట్‌కేసర్, జూలై 4 , ప్రభాతవార్త:** కరెంట్ పనులు, కొత్త సేవలు విడుదల చేస్తున్న కారణంగా శనివారం కరెంట్ సరఫరాకు అంతరాయం కల్గుతుందని ఉండదని ఏఈ బి.యశ్వంత్‌కుమార్ తెలిపారు. 11 కెవి కొండాపూర్ ఫీడర్ పరిధిలో కొండాపూర్‌లోఉదయం 10:30 గంటల నుంచి 11 గంటల వరకు, 11 కెవి డానో ఫీడర్ పరిధిలోని ఘణాపూర్, యంనంపేట్ పరిశ్రమలకు ఉదయం మధ్యాహ్నం 3:30 గంటల నుంచి 4 గంటల వరకు, 11 కెవి యంనంపేట్ ఫీడర్‌లోని యంనంపేట్, ఇస్మాయిల్‌ఖాన్‌గూడలో మధ్యాహ్నం 3:30 గంటల నుంచి 4 గంటల వరకు, బాలాజీనగర్ 11 కేవీ ఫీడర్ పరిధిలోని బాలాజీనగర్‌లో ఉదయం 10:30 గంటల నుంచి 11 గంటల వరకు, 11 ఎన్ఎఫ్‌సీనగర్ ఫీడర్ పరిధిలోని ఎన్ఎఫ్‌సీనగర్‌లో సాయంత్ర ం 4 గంటల నుంచి 4:30 గంటల వరకు కరెంట్ ఉండదని వినియోగదారులు గమనించి తమకు సహకరించాలని ఏఈ కోరారు.

### షాబాద్ ఏవో వెంకటేశంకు ఏడిఏ గా పదోన్నతి

**షాబాద్, జూలై 4, ప్రభాతవార్త:** షాబాద్ వ్యవసాయఅధికారిగా విధులు నిర్వహిస్తున్న వెంకటేశం ఏడిఏ గా పదోన్నతి పై వికారాబాద్ కు శుక్రవారం బదిలీ అయ్యారు. షాబాద్ మండల వ్యవసాయ అధికారిగా 2018 విధులు నిర్వహించిన వెంకటేశం ఏడి ఏ గా ప్రమోషన్ పొంది వికారాబాద్ కు బదిలీ అయ్యారు.

## సిగాచి దుర్ఘటన మృతులకు కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాలి

**బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ డిమాండ్**

**చిక్కడపల్లి, జూలై 4 ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచి కెమికల్ ఫ్యాక్టరీ లో జరిగిన దుర్ఘటన లో మృతి చెందిన కుటుంబాలకు యాజమాన్యం మృతులకు కోటి, గాయపడిన వారికి యాభై లక్షలు చెల్లించాలని బహుజన లెఫ్ట్ పార్టీ (బహుజన కమ్యూనిస్టు) బిఎల్‌పి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ డిమాండ్ చేశారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లిలో బిఎల్‌పి కేంద్ర కార్యాలయంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు, గాయపడిన వారికి యాభై లక్షలు చెల్లించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విదేశీ కార్పోరేట్ కంపెనీలకు ఎర్రతీవాచి పర్చడమేకాదు కార్పోరేట్ కంపెనీలు కార్మిక చట్టాలకు అనుగుణంగా ఏర్పాటు చేస్తున్నారో లేదో పరిశీలించడానికి ఒక ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు చేయాలని దండి వెంకట్ డిమాండ్ చేశారు.

## రోశయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడం వైశ్యజాతికి కీర్తి

**చిక్కడపల్లి, జూలై 4 ప్రభాతవార్త:** దేశంలో అంత్యంత నిజాయతి, నిబద్ధతతోముఖ్యమంత్రిగా పని చేసిన ఘనత దివంగత మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్యకే దక్కుతుందని నెంబర్ వన్ చీఫ్ లైఫ్ ఇన్సూ రెన్స్ కార్పొరేషన్ అడ్వైజర్ ఆఫ్ ఇండియా, ప్రపంచ ఆర్య వైశ్య మహాసభ జాతీయ సలహాదారులు కౌటికే విఠల్ అన్నారు. శుక్రవారం మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతిని పురస్కరించుకొని చిక్కడపల్లిలో జరిగినకార్యక్రమంలోకౌటికె విఠల్ ప్రసంగించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎంతోదూరదృష్టిలో ఆ మహనీయుడి విగ్రహాన్ని సచివాలయం సమీపంలోని వాసవిసేవాకేంద్రభవన సముదాయనికి సమీపంలోఏర్పాటు చేయడం ఈవర్గాలకుఎంతో గొప్పకీర్తితెచ్చినట్లయిందన్నారు. రు. దివం గత నేత రోశయ్య నివాసానికి దగ్గర ఉన్న అమీర్‌పేటలోని ప్రకృతి వైద్య కళాశాల పేరుని కొణిజేటి రోశయ్య పకృతి వైద్య కళాశాలగా పేరు పెట్టడం పట్ల యావత్‌వైశ్యజాతి ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. అందుకు ముఖ్య మంత్రి రేవంత్ ఒడ్డికి కౌటిక విఠల్ వైశ్యజాతితరపున కృతజ్ఞతలు తెలిపారు.

## వ్యవసాయరంగాన్ని మోదీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది

**చిక్కడపల్లి, జూలై 4 ప్రభాతవార్త:** దేశంలో వ్యవసాయరంగాన్ని ప్రస్తుతం ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్న అంశాలను వివరించాల్సి బాధ్యత ఎఐసిసి కిసాన్‌సెల్‌పై ఉందని ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. శుక్రవారంనగరంలో ఎల్‌బి స్టేడియం లో జరిగిన కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయి అధ్యక్షులసమావేశంలో పాల్గొనడానికి విచ్చేసిన సమావేశంలో పాల్గొనడానికి విచ్చేసిన మల్లికార్జున ఖర్గేను ఎఐసిసి కిసాన్ సెల్ జాతీయ కోఆర్డినేటర్ నంది శరత్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనను ఘనంగా సత్కరించి అభినందించారు

# ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ సభలు విజయవంతం చేయండి

**తలకొండపల్లి జూలై 4 ,ప్రభాతవార్త:**

జూలై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ సభలను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన రాగల్ల ఉపేందర్ మాదిగ అన్నారు. శుక్రవారం నాడు రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలో మండల స్థాయి ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఏర్పడి 30 సంవత్సరాలు పూర్తయిందని ఈ సమయంలో ఎన్నో ఉద్యమాలు, ఎంతోమందికి ఎమ్మార్పీఎస్ బాసటగా నిలిచింది అన్నారు. జూలై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అన్ని గ్రామాలలో పట్టణాలలో పెద్ద ఎత్తున సభలు నిర్వహించాలని, ఈ సభలో అన్ని వర్గాల ప్రజలను భాగస్వాములు చేసి ఆయా గ్రామాల పెద్దలను రాజకీయ ప్రముఖుల్ని ప్రజాప్రతినిధుల్ని సన్మాన కార్యక్రమం నిర్వహించాలని ఆయన కోరారు. హేమ ప్రస్థానం విజయగాథలను వివరించాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పోతుగంటి కృష్ణ మాదిగ, కిరణ్ రామచంద్రయ్య మాదిగ, తులం శ్రీనివాస్



రమేష్ లింగం ముదిగొండ జంగయ్య పరశురాములు అశోక్ పరంజ్యోతి రమేష్ లింగం బొందయ్య ఎల్లయ్య తదితరులున్నారు. సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు రాగల ఉపేందర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు ఇళ్ల ప్రొసీడింగ్ పత్రాలు అందజేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

## వేగంగా ఇళ్ల నిర్మాణం పూర్తిచేసుకోండి

**పూడూరు, జూలై 4, ప్రభాతవార్త :** అర్హులైన లబ్ధిదారులు అందరికి ఇందిరమ్మ ఇళ్లను ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మండల కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పూడూరు మండలం పరిధిలోని చెన్‌గోముల్ గ్రామంలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు సంబంధించిన ప్రొసీడింగ్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఇండ్లులేని నిరుపేదలను గుర్తించి మొదటి విడతలో 33మంది లబ్ధిదారులకు ఎంపిక చేశారన్నారు. మిగతావారిని రెండవ విడతలో ఎంపిక చేయనున్నట్లు చెప్పారు. ఇండ్లు మంజూరు అయినవారు వెంటనే నిర్మించుకొని గృహప్రవేశాలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు యాదగిరి, సుధాకర్‌గౌడ్, రమేష్‌గౌడ్, గౌరీశంకర్, నవీన్, నర్సింలు, వెంకటేష్, శేఖర్, అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి



పోలీసుల అదుపులో ఏఐఎస్ఎఫ్ నాయకులు

**షాద్‌నగర్, జూలై 4, ప్రభాతవార్త :** నిరుద్యోగ సమస్యల పరిష్కారం వంటి డిమాండ్లతో డీవైఎఫ్ఐ ఛలో హైదరాబాద్ సెక్రటేరియట్ ముట్టడికి పిలుపునిచ్చిందని, ఆ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘానికి సంబంధం లేకపోయినా జిల్లా వ్యాప్తంగా నాయకులను, కార్యకర్తలను పోలీసులు నిర్బంధించడాన్ని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పవన్ చౌహాన్ ఖండించారు. శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన పేర్కొంటూ అరెస్టు చేసిన ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్, అరుణ్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న 8 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని, పాఠశాలలో స్కావెంజర్లను నియమించాలని, ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేయాలని, కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన యూత్ డిక్లరేషన్ అమలు చేయాలని, నిరుద్యోగ భృతి నెలకు 4 వేలు ఇవ్వాలని, రాజీవ్ యువ వికాస్ పథకాన్ని వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఫుట్‌పాత్ ఆక్రమణ తొలగించాలని ఫిర్యాదు

**ఘట్‌కేసర్ రూరల్, జూలై 4, ప్రభాతవార్త:** పోచారం మున్సిపల్ పరిధిలోని నారపల్లిలో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కల్గిస్తున్న వాణిజ్య సంస్థల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానికులు మున్సిపల్ కమిషనర్‌తో పాటు జిల్లా కలెక్టర్‌కు శుక్రవారం ఫిర్యాదు చేశారు. మున్సిపల్ పరిధిలోని నారపల్లి బావర్చి హోటల్ యాజమాన్యం తాము తీసుకున్న అనుమతి కంటే అదనంగా షెడ్డు నిర్మించడంతో హోటల్‌కు వచ్చే వారు రోడ్డుపై వాహనాలు నిలపాల్సి వస్తోందన్నారు. దీనివలన ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని తెలిపారు. సదరు హోటల్ నిర్వహకుడు రోడ్డు ఫుట్‌పాత్ అక్రమించి పాన్‌డబ్బా నిర్వహిస్తున్నారన్నారు. హోటల్‌కు వచ్చే వారు వాహనాలు రోడ్డుపైననే గంటల కొద్ది పార్కు చేయడంతో వరంగల్ జాతీయ రహదారిపై ట్రాఫిక్ ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తంచేశారు. రహదారిపై రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తున్న హోటల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఎం. శ్రీనివాస్ తదితరులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

**పరిగి జూలై 4 ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా పరిగి మండలం, మల్కాపూర్ శివారులో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు కథనం ప్రకారం...షాద్ నగర్ నుంచి పరిగి వైపు వస్తున్న లారీ ఎదురుగా వస్తున్న బైక్‌ను ఢీ కొట్టింది. ఈ ఘటనలో బైక్ పై ఉన్న ఇద్దరు యువకులను దాదాపు 200 మీటర్ల వరకు లారీ ఈడ్చుకొని వెళ్లింది. దీంతో వారిద్దరూ తీవ్ర గాయాలకు గురయ్యారు. మరోవైపు మంటలు చెలరేగి బైకు పూర్తిగా దగ్ధమైంది. విధులు ముగించుకుని ఇంటికి వెళ్తున్న హోంగార్డ్ లక్ష్మి క్షతగాత్రులను గమనించి 108 వాహనంలో పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. క్షతగాత్రులు దోమ మండలం బాస్ పల్లి గ్రామానికి చెందిన నర్సింలు, రాఘవేందర్‌గా గుర్తించారు. వారిద్దరిని పరిగి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యసాయం కోసం వికారాబాద్ తరలించారు.

## గోకఫస్లవాద్‌లో సామూహిక అక్షరాభ్యాసం

**దౌల్తాబాద్, జూలై 4,ప్రభాతవార్త :** మండల పరిధిలోని గోకఫస్లవాద్ గ్రామంలోని న్యూ మాస్టర్‌మైండ్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ఘనంగా అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. నూతనంగా వచ్చిన విద్యార్థుల చేత ఉపాధ్యాయులు సరస్వతి పూజ చేయించారు. పూర్వ విద్యార్థులు వారికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ రాజాఅరుణ్, కరస్పాండెంట్స్ సతీష్, నాగరాజ్, కుంద్రు నరసింహులు, ఉపాధ్యాయులు బాస్టిన్, మాణిక్యప్ప, స్రవంతి, కావేరి, నర్మద, కవిత, పల్లవి, శ్వేత, విజయలక్ష్మి, స్వప్న, మాధవి, మమత, లలిత, డేనియల్ పాల్గొన్నారు.




విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న దృశ్యం

## ప్రభుత్వ పాఠశాలలపై చిన్నచూపు వద్దు

**యాచారం, జూలై 4 ప్రభాతవార్త :** మండల పరిధిలోని గుంగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన రిటైర్డ్ ప్రొఫెసర్ తోటి రెడ్డి నర్సి రెడ్డి జయశ్రీ ఆధ్వర్యంలో పాఠ్యపుస్తకలు, ఇతర సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా నర్సి రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి అందరు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలను చులకన చేయరాదని, ఇక్కడ చదువుకున్న వారిలో ఎక్కువ మంది ఉన్నత శిఖరాలను అధిరోహించారని గుర్తు చేశారు. తనవంతుగా విద్యార్థు లకు డైరీలు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. పాఠశాలలో నూతనంగా చేరిన విద్యార్థులకు స్వాగతం కార్యక్రమం చేపట్టారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు ఎ.పాండురంగారెడ్డి, ఉపాధ్యాయులు జగన్మోహన్ రెడ్డి, ప్రేమలత, గిరిజ, శ్రీదేవి, ఉదయ్ కుమారి, శారద, జ్యోతిరాణి, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.




నోటు పుస్తకాలు అందజేస్తున్న నర్సి రెడ్డి జయశ్రీ దంపతులు

## చౌదరిపల్లిలో రైతు కమిషన్ పర్యటన

**యాచారం, జూలై 4 ప్రభాతవార్త :** యాచారం మండలం చౌదరి పల్లి గ్రామంలో రైతు కమిషన్ చైర్మన్ కోదన్ రెడ్డి శుక్రవారం పర్యటించారు. స్థానికంగా ఆదర్శ రైతు కాశమల్ల వెంకట్రాములకు చెందిన వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించారు. పట్టుపురుగుల పెంపకం చేపట్టున్న రైతు కాశమల్ల మల్లేష్ ఫామ్‌నూ పరిశీలించి పంట దిగుబడి, ఆదాయ వివరాలను తెలుసుకున్నారు. ఆదర్శ రైతు నిర్వహిస్తున్న వ్యవసాయ విధానాన్ని ప్రశంసించారు. కమిషన్ బృందంలో సభ్యులు కెవిఎన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, గడుగు గంగాధర్, మెంబర్ సెక్రెటరీ గోవిందు, వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు పాల్గొన్నారు.

# దారులన్నీ 'ఖర్గే' వైపే

### కాంగ్రెస్ సమ్మేళనానికి విశేష స్పందన
### భారీగా తరలి వెళ్లిన నేతలు, కార్యకర్తలు
### ప్రత్యేక వాహనాలతో రాజధానికి పరుగులు
### స్థానిక ఎన్నికల ప్రచారంతో సమరోత్సాహం

***జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు కదంతొక్కారు. హైదరాబాద్‌లోని ఎల్బీస్టేడియంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ గ్రామాధ్యక్షుల సమ్మేళనానికి వివిధ మండలాల నుంచి కదిలి వెళ్లారు. ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న స్థానిక నేతలు పార్టీ కార్యకర్తల కోసం ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేశారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చే అవకాశముందని నేతలు చేస్తున్న ప్రచారంతో గ్రామ గ్రామంలోనూ పార్టీ వర్గాల్లో సమరోత్సాహం కనిపించింది. కాంగ్రెస్ జెండాల రెపరెపలతో గ్రామాలలో సందడి వాతావరణం కనిపించింది.***



ఎకమామిడి నుంచి బస్సుల్లో బయలు దేరిన కార్యకర్తలు



తరలివెళ్లుతున్న పోచారం నేతలు

**నవాబుపేట, జూలై 4,ప్రభాతవార్త :** నగరంలోని ఎల్బీస్టేడియంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ గ్రామాధ్యక్షుల సమ్మేళన సమావేశానికి మండలం నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు భారీ ఎత్తున తరలి వెళ్ళారు. ఆయా గ్రామాల నుండి నాయకులు మండల కేంద్రానికి చేరుకుని బయలుదేరారు. అయా గ్రామాల నుండి నేరుగా కూడా సభాస్థలికి చేరుకున్నారు. స్థానిక సమరం త్వరలోనే జరగనుందనే ప్రచారం జురుగుతుండటంతో స్థానిక నాయకులు రెట్టింపు ఉత్సహంతో కార్యకర్తలను సమావేశానికి అధికంగా తరలించడంతో అమితాసక్తి కనబరిచారు. రిజర్వేషన్ల ప్రకటన ఒకటే ఆలస్యం..అంటూ గ్రామాల్లో నేతలు స్థానిక ఎన్నికలపై దృష్టిపెడుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఏఐసిసి అధ్యక్షుడు ఖర్గే సమావేశానికి కార్యకర్తలను చైతన్య పరిచి, మండలం నుండి భారీ ఎత్తున తరలించారు.

**పోచారం కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో..**

**ఘట్‌కేసర్ రూరల్, జూలై 4, ప్రభాతవార్త:** నగరంలో శుక్రవారం జరిగిన కాంగ్రెస్ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే సమావేశానికి పోచారం మున్సిపల్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. పోచారం మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బాలగోని వెంకటేశ్ గౌడ్, మాజీ సర్పంచ్ బాలగోని చిన్న నర్సింహులు గౌడ్, మాజీ ఎంపీటీసీ బాస్కర్ రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకుడు ఎర్ర రాజు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు ఎర్ర మాధవి, మున్సిపల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మెట్టు గణేశ్ యాదవ్‌లతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున అన్నోజిగూడ నుండి కార్లు, బస్సుల్లో సభకు తరలివెళ్లినట్లు తెలిపారు.

**కాంగ్రెస్‌తోనే సామాజిక న్యాయం: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**షాద్‌నగర్, జూలై 4, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం జరుగుతుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. హైదరాబాద్‌లోని ఎల్బీనగర్ స్టేడియంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే రాక సందర్భంగా టీపీసీసీ పిలుపు మేరకు షాద్‌నగర్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే శంకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు భారీఎత్తున తరలివెళ్లారు. నియోజకవర్గ వ్యాప్తంగా 600 వాహనాలు, మూడు వేల మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ భారీ సమీకరణతో ముందుకు రావడం పట్ల ఆయా మండలాల అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలకు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.




ఎమ్మెల్యే శంకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణుల ప్రదర్శన

**స్థానిక సంస్థల్లోనూ గెలిచేద్దాం..**

**కేశంపేట, జూలై, 4 ప్రభాతవార్త :** అఖిలభారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సమావేశానికి కేశంపేట మండలం తాజా మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కేశంపేట మండల అధ్యక్షుడు గూడ వీరేశం ఆధ్వర్యంలో మండల పరిధిలోని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా విశాల శ్రవణ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కేశంపేట మండల అధ్యక్షుడు గూడ వీరేశం మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రజా పాలన విధానాలను ప్రజలకు వివరించి తద్వారా రానున్న స్థానిక సంస్థల్లోనూ అన్ని గ్రామాలలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడానికి కార్యకర్తలంతా సైనికుల్లా అహర్నిశలు పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మండల కేంద్రం నుండి అన్ని గ్రామాల గ్రామ కమిటీ అధ్యక్షులు, మండల కమిటీ సభ్యులు గ్రామాలకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెస్ భారీ సభకు బయలుదేరారు.

**కొత్తూరులో..**

**కొత్తూరు, జూలై 4 ప్రభాతవార్త :** అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి అందించే ఏకైక పార్టీ కాంగ్రెసే అని కొత్తూరు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జి.హరినాథ్ రెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షుడు జె.సుదర్శన్ గౌడ్‌లు అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ సభకు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల యువజన అధ్యక్షుడు వన్నాడ శివశంకర్ గౌడ్, సీనియర్ నాయకులు మామిడి సిద్ధార్థ రెడ్డి, ఎల్లారం శేఖర్ రెడ్డి, ఎమ్మె



కొత్తూరులో కాంగ్రెస్ శ్రేణుల సందడి

సత్తయ్య, మాజీ సర్పంచ్ జగన్, మాజీ ఉప సర్పంచ్ దయానంద్ గుప్తా, కుమ్మరి రమేష్, కమ్మరి జనార్ధన చారి, చిల్కమర్రి నర్సింహ్మా, ఎర్రోళ్ల జగన్, చింత సాయి తేజేశ్వర్, సిద్ధు గౌడ్, మాజీ ఎంపీటీసీ మోదీ దర్శన్, బబ్లూ, విశాల్, నరసింహ్మా గౌడ్, రవి, శ్రీకాంత్, హసేన్, విక్రమ్, కృష్ణ, పిట్టల భీమయ్య, శంకర్, రాజేందర్, శివ తదితరులు పాల్గొన్నారు.

**తలకొండపల్లిలో..**

**తలకొండపల్లి, జూలై 4, ప్రభాతవార్త :** తలకొండపల్లి మండలంలోని ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు శుక్రవారం నాడు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ తరలి వెళ్లారు. హైదరాబాదులో రాష్ట్రస్థాయి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహిస్తుండడంతో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే సమావేశానికి ముఖ్యఅతిథి హాజరవుతున్నందున మండలంలోని ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ బాధ్యులు కార్యకర్తలు తరలి వెళ్లారు.



జెండా ఊపి యాత్రను ప్రారంభిస్తున్న మండల అధ్యక్షుడు ప్రభాకర్

# బిసిల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తాం

### బిసి సేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ



సమావేశంలో మాట్లాడుతున్న బిసి సేన నాయకులు



వనమ్మకు నియామక పత్రం అందజేస్తున్న బిసి మహిళా నేతలు

**షాద్‌నగర్, జూలై, 4, ప్రభాతవార్త :** రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎదగడమే లక్ష్యంగా బీసీ సేన పనిచేస్తుందని, గ్రామ గ్రామాన బీసీసేన కమిటీలను ఏర్పాటు చేస్తూ బీసీల ఐక్యతను చాటుతున్నామని బీసీ సేన జాతీయ అధ్యక్షుడు బర్కకృష్ణ అన్నారు. మండల అధ్యక్షురాలు జక్కుల జలజ ఆధ్వర్యంలో మండలంలోని 35 గ్రామ పంచాయతీల్లో బీసీ సేన కమిటీలను పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం పట్టణంలోని మల్లికార్జున కన్వెన్షన్ హాల్‌లో బీసీ సేన విజయోత్సవ సభను ఏర్పాటు చేశారు. బీసీసేన తాలుకా అధ్యక్షుడు కత్తి చంద్ర శేఖరప్ప, మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి బీసీసేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ, జిల్లా అధ్యక్షుడు సదర్ శ్రీనివాస్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు మేకల వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బీసీసేన జిల్లా మీడియా అధ్యక్షుడు గిరిబాబు, తాలుకా యువజన విభాగం అధ్యక్షుడు పాలాది శ్రీనివాస్, పట్టణ అధ్యక్షురాలు కాటం భాగ్యలక్ష్మీ, పట్టణ అధ్యక్షుడు తంగిఇపల్లి శంకర్, గడ్డమీది రమేష్, ఆయా మండలాల అధ్యక్షుడు జయ, అనిత, జ్యోతి, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి భూషణ్, నరేష్, మహిళా ప్రధాన కార్యదర్శి సౌజన్య, కోశాధికారి చందులాల్, కార్యదర్శి జూపల్లి చంద్రశేఖరన, రవి, రమేష్, నరసింహులు, అందె పుష్పమ్మ, వివిధ గ్రామ కమిటీల అధ్యక్షులు, బీసీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

**గ్రామస్థాయి నుండి బిసి లను ఏకం చేస్తా**
**మహిళా అధ్యక్షురాలు వనమ్మ**

**కేశంపేట జూలై 4 ప్రభాతవార్త :** బీసీ సేనకు కేశంపేట మండల మహిళా అధ్యక్షురాలిగా కొత్తపేట గ్రామానికి చెందిన పసుల వనమ్మను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యతలను అప్పగించినందుకు మండలంలోని బీసీల అందరిని ఏకతాటిపైకి తీసుకువచ్చేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. శుక్రవారం కేశంపేట మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో బీసీ సేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సుధాకర్, ఉపాధ్యక్షుడు మేకల వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆమె తెలిపారు.

ఈ కార్యక్రమానికి షాద్ నగర్ నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు బాస వర లక్ష్మితో పాటు పలువురు మాట్లాడుతూ, గ్రామ స్థాయి నుండి బీసీలు అభివృద్ధి కావాలంటే ముఖ్యంగా మహి ళలలో చైతన్యం రావాలని పిలుపునిచ్చారు. మహిళలు విద్యా పరంగా, ఉద్యోగ పరంగా, అభివృద్ధి చెందాలంటే ముందుగా గ్రామాల నుండే రావాలని కోరారు. మహిళా కమిటీలను బలోపేతం చేయాలని సూచించారు.

ఈ సమావేశంలో నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి అవుసుల సౌజన్య, కార్యదర్శి సూరిగి శారద, ప్రచార కార్యాదర్శి చెరుకు మమత, సహాయ కార్యదర్శి ఏలూరి వసంత టౌన్ కోశాధికారి మొలగసి బాలమణి, నియోజక వర్గం యువజన అధ్యక్షులు పాలది శ్రీనివాస్, నందిగామ ఉపాధ్యక్షులు మొలగసి నర్సింలు, సోషల్ మీడియా కన్వీనర్ బాలు ముదిరాజ్. మరియు మండల బీసీ సేన మహిళా కమిటీ ఉపాధ్యక్షులుగా చౌడం శ్రీలత కల్వకోల్ కవిత, ప్రధాన కార్యదర్శులుగా కంచుకోట అనూష, పిల్లి మాధవి, కార్యదర్శులుగా కుమ్మరి అశ్విని, సుర మోని భవాని, ఆకుల అరుణమ్మ, కోశాధికారిగా ఆనమోని ధనరేఖ, ప్రచార కార్యదర్శిగా బోయ లింగమ్మ, సహాయ కార్యదర్శిగా నాగుల యాదమ్మ, యువజన అధ్యక్షురాలు నక్క పుణ్యవతి, కార్యవర్గ సభ్యులు, సుర మోని నాగమణి, సురమోని సుచరిత, సూరమొని పరమేశ్వరి, కృష్ణమ్మ, రేణుక, చాకలి అఖిలను మండల కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారని వివరించారు.

## కొడంగల్‌లో డెంగ్యూ కలకలం

### సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి
### మున్సిపల్ కమిషనర్ ఆదేశం



డెంగ్యూ జ్వరం నమోదైన ప్రాంతంలో బ్లీచింగ్ పౌడర్ చల్లిస్తున్న మున్సిపల్ కమిషనర్

**కొడంగల్, జూలై 4 ప్రభాతవార్త :** కొడంగల్ మున్సిపాల్టీ పరిధిలో డెంగ్యూ కలకలంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్ స్పందించి క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకున్నారు. శుక్రవారం స్థానికంగా డెంగ్యూ జ్వరం నమోదైన బాదితుని ఇంటి చుట్టూ బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా తదతర సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జ్వరాలు ప్రధానంగా దోమల ద్వారా వ్యాప్తి చెందుతాయని, వాటిని అరికట్టేందుకు ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వైద్యురాలు ఫాతిమాతో కలిసి సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు.

## 111 మందికి టీబీ పరీక్షలు

**కొడంగల్, జూలై 4, ప్రభాతవార్త:** టీబీ ముక్త్ భారత్ అభియాన్ 100 రోజుల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అంగడిరైచూర్ పీహెచ్‌సీ వైద్యురాలు డాక్టర్ ముశ్రా కోరారు. శుక్రవారం కొడంగల్ మున్సిపాలిటీ పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 111 మందికి టీబీ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెపీ వైద్యులు డాక్టర్ నిఖిత, అశ్విని, నిర్మల, టీబీ క్యాంపు సూపర్‌వైజర్ రహెత్ అలీ, ఏఎన్ఎం మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మామిడి తోటల పునరుద్ధరణకు సబ్సిడీ

**దుద్యాల్, జూలై 4, ప్రభాతవార్త:** జిల్లాలో మామిడి తోటల విస్తీర్ణం ఎక్కువగా ఉండటంతో ఉద్యానవన శాఖ మామిడి తోటల పునరుద్ధరణ కోసం సబ్సిడీ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు హార్టికల్చర్ ఆఫీసర్ సురేంద్రనాథ్ తెలిపారు. 2.5 ఎకరాల కంటే అధిక విస్తీర్ణంలో గల 15 సంవత్సరాల పైబడిన మామిడి తోటలు కలిగిన రైతులకు కత్తిరింపు పరికరాలు, నిర్వహణ కోసం 2.5 ఎకరాలకు రూ.24,000 ఉద్యానవన శాఖ పెట్టుబడి సాయం అందిస్తుంది అన్నారు.

## విద్యార్థులకు వక్తృత్వ పోటీలు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జూలై 4 :** పట్టణంలోని పటేల్ రోడ్డులో గల ప్రైమరీ ఉర్దూ మీడియం పాఠశాలలో సొసైటీ ఆధ్వర్యంలో మొహర్రం నెల ప్రారంభం కానున్న సందర్భంగా విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహిళా న్యాయవాది సబియా సుల్తానా, ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షురాలు ఆలియా సుల్తానా బేగం, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సాలెహా ఖాలమ్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

## రాష్ట్ర క్రీడా పాఠశాలకు తండా విద్యార్థి ఎంపిక

**దుద్యాల్, జూలై 4, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాల చెట్టుపల్లి తండాకు చెందిన రాథోడ్ ప్రవీణ్ క్రీడా పాఠశాలకు ఎంపిక అయ్యాడని మండల విద్యాధికారి విజయ రామారావు తెలిపారు. రాష్ట్ర క్రీడా ప్రాఠ శాలకు ప్రతి సంవత్సరం జరిగే సెలక్షన్స్‌లో భాగంగా వికారాబాద్ బ్లాక్ గ్రౌండ్‌లో నిర్వహించిన సెలక్షన్‌లో రాథోడ్ రవి 4 తరగతి ప్రవే శానికి ఎంపికైనట్లు తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందిస్తూ బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగా లని ఆకాంక్షించారు.



## మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం

**తలకొండపల్లి జూలై 4, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల పరిధిలోని జూలపల్లి గ్రాంలో అనారోగ్యం కారణంగా మృతిచెందిన పెద్దూరు రాములు కుటుంబ సభ్యులను జూలపల్లి మాజీ సర్పంచ్ విజయ్ కుమార్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ నుంచి మూడు వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గౌత రెడ్డి విజయ్ కుమార్ రెడ్డి ఖిగోపాల్ జంగయ్య వెంకటయ్య కృష్ణ మణికంఠ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



నోటు పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

**కేశంపేట, జూలై 4 ప్రభాతవార్త :** కేశంపేట మండల పరిధిలోని పోమాలపల్లి గ్రామంలో కుమ్మరి రామచంద్రయ్య మొదటి వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు కుమ్మరి శివశంకర్ యుపిఎస్ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. గ్రామస్తులు, ఉపాధ్యా యులు శివకుమార్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్స్ మరియు గ్రామస్తులు కుమ్మరి మహేష్, చాకలి మహేం దర్, నిదురం రాజు యాదవ్, భావండ్ల రేణుక పాల్గొన్నారు.

## పీహెచ్‌సీలో ఆకస్మిక తనిఖీ

**దుద్యాల్, జూలై 4, ప్రభాతవార్త:** మండల పరిధిలోని హకీంపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి లలితా దేవి ఆఖస్మికంగా తనిఖీ చేశారు. జాతీయ, రాష్ట్ర ఆరోగ్య కార్యక్రమాల నిర్వహణ, అమలు తీరు ను పరిశీలించారు. నిర్వహణ రికార్డులు, రిజిస్టర్‌ల ు పరిశీలించారు.

రోగులకు సరైన వైద్యం అందించాలని, సమయపాలన పాటిం చాలని సూచించారు. కార్యక్రమంలో పిహెచ్సి సివిల్ సర్జన్ వందన రాజన్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.